స్థాపితము 1926 రిజిష్టర్ నెం.-92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎస్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి 16 సంచిక 156 * హైద్రాబాద్ 13—6—1963 గురువారము * 4 పేజీలు 7 నయాపైసలు

ఇరాక్ సైన్యాలకు నాల్గు తిరుగుబాటుతెగల లొంగుబాటు

లండన్, జూన్ 12

ఉత్తర ఇరాక్‌లోని రావందోజ్ జిల్లాలోని నాల్గు తెగలవారు ఇరాక్ ప్రభుత్వానికి లొంగిపోయారని బగ్దాద్ రేడియో (గతరాత్రి) ప్రకటించింది. ఈ నాల్గు అల్ జియాన్, బాజిన్, బాల్టెన్, జాన్ జైన్ తెగలు. వీరు ఖుర్దిష్ నాయకుడు ముస్తఫా అల్ బార్జానిఅనుయాయులు.

ఇరాక్ సైన్యం ఈ తెగలవారితో తీవ్రముగా యుద్ధాన్ని చేసి అధిక నష్టాల కలిగించినమీదట లొంగిపోయినారట.

గొప్ప వేలం అమ్మకం

విస్తరింపబడిన నూతన ఉస్మాన్‌గంజ్ సమీపమున శ్రీ మహమ్మద్ యూసుఫ్ ఖాన్, అడ్వొకేట్ ఇంటి ఎదుట రిసాలా అడ్డాల్లాలో 3 రోడ్లు పైన 125 చ. గజముల వైశాల్యం గల ప్లాట్‌ను పూర్తి స్వాధీనంతో 16-6-1963 ఆదివారం ఉ॥ 10-0 గం॥ వేలం వేయబడును. ఉస్మాన్‌గంజ్ వ్యాపారస్తులకు మరియు స్వగృహం నేసుకోవలచిన వారికి సదవకాశం.

కమర్ & కంపెని, ఆక్షనీర్స్

(R. A. P.) హరిబౌలి, నెం: 28-2-540.

సరిహద్దుల వెంబడి 5 లక్షల చైనా సైనికుల కేంద్రీకరణ?

తైపే, జూన్ 12

భారతదేశము సరిహద్దులలోని పశ్చిమచైనా సరిహద్దు ప్రదేశాలందు 5 లక్షల మంది చైనా కమ్యూనిస్టు సైనికులు నిలుపబడినట్లు నేషనలిస్టు చైనా యూనియన్ వార్తాసంస్థ ప్రకటిస్తున్నది.

మొత్తము ఇండియాతోగల చైనా సరిహద్దుల పొడవునా 430వేల చైనా కమ్యూనిస్టుసైనికులు ఉన్నట్లు చైనా అధికార వర్గాలద్వారా తైపవదినట్లు నేషనలిస్టు చైనా వార్తాసంస్థ చెబుతున్నది.

సిక్కిం సరిహద్దులలో 60వేల చైనా సైనికులు కేంద్రీకరింపబడి ఉన్నారు. భూటాన్ సరిహద్దుల వెంబడి మరో 20వేల మంది నిలుపబడ్డారు. అయితే ఈ సేనలన్నీ ఎప్పటినుండి కేంద్రీకరింపబడుతున్నవో జాతీయ చైనా వార్తాసంస్థ తెలువలేదు.

మద్రాసు అసెంబ్లీకి కాంగ్రెసుఅభ్యర్థి గెల్పు

ఉత్తమపాళెం (మధురజిల్లా), జూన్ 12

మద్రాసు అసెంబ్లీకి మధురజిల్లా కోడినాయకనూర్ నియోజక వర్గము నుండి జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి గెలిచారు.

కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎ.టి.వి.పి. సుందరవేల్ దగ్గరిప్రత్యర్థి స్వతంత్రుడు నగు శ్రీ ఎం. ముత్తయ్యను 9748 ఓట్ల మెజార్టితో ఓడించారు.

గ్రీకు మంత్రిమండలి రాజీనామా

ఏథెన్స్, జూన్ 12

గ్రీకు ప్రధాని కాన్‌స్టంటైన్ కరమనలిస్ గతరాత్రి తన పదవికి రాజీనామా చేశాడు.

ఆపద్ధర్మప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి దేశంలో వెంటనే ఎన్నికలు జరిపించాల్సిందిగా కరమనలిస్ గ్రీకు రాజు పాల్‌ను కోరాడు.

గ్రీకురాజు దంపతులు జులైలో అధికారరీత్యా బ్రిటనులో పర్యటించడానికి లండను వెళ్ళనున్నారు. ఈ పర్యటనకు గ్రీకు రాజు దంపతులు వెళ్ళలా అక్కరలేదాఅన్న సమస్యపై రాజుకు- ప్రధానికి మధ్య అభిప్రాయ భేదాలు పొడసూపిన ఫలితంగా గ్రీకు మంత్రిమండలి రాజీనామాను ప్రధాని కరమనలిస్ గతరాత్రి రాజుకు అందజేశాడు.

గ్రీకు మంత్రిమండలి రాజీనామాను తాను ఆమోదించినట్లు కూడా గతరాత్రి పాల్ రాజు రేడియో ప్రసారం ద్వారా ప్రకటించాడు. తాను నిర్ణయించుకున్నట్లు బ్రిటన్ పర్యటన జరుగక పోతే కొందరు కమ్యూనిసుల పథకాలు పారినట్లే అవుతుందని ఆతడు అన్నాడు. ఫ్రెడరిక్ రాణి లండన్ వెళ్ళినప్పుడు ప్రదర్శనలు జరిగినందుకు బ్రిటిష్ ప్రభుత్వం సొచ్చుకుందని తన పర్యటన వాయిదా వేసుకోవద్దని కోరిందనీ ఎవరో ప్రదర్శనలు చేస్తారని తన పర్యటన మాననని పాల్ రాజు అన్నాడు.

నిర్బంధ పొదుపు ఉద్యమాన్ని బలపర్చండి

రాష్ట్ర ఐ. ఎన్. టి. యు.సి. కార్యదర్శులు, కార్మికులకు విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 12

రాష్ట్ర క్లేడ్ యూనియన్ కాంగ్రెసు తృతీయ వార్షిక మహాసభలో అఖిలభారత క్లేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. డాంగేచేసిన ప్రసంగాన్ని రాష్ట్ర ఐ. ఎన్. టి. యు. సి. ప్రధాన సంయుక్త కార్యదర్శులు శ్రీయుతులు వేదుల జగన్నాథరావు, కె. హనుమంతప్ప వ్యాఖ్యానిస్తూ ఒక ప్రకటన చేశారు. డాంగే ప్రసంగం, దేశంలో యిప్పుడు ఏర్పడివున్న ఆత్యయిక పరిస్థితులలో కార్మికులలో విధ్వంసక కార్యక్రమాలు, జాతీయ వ్యతిరేక తను ప్రోత్సహించే స్థితిలో ఉన్నదన్న అభిప్రాయాన్ని ఐ.ఎన్. టి. యు. సి. రాష్ట్ర కార్యదర్శులు తమ ప్రకటనలో వ్యాఖ్యానించారు.

అధికవన్నులు, ధరలపెరుగుదలపట్ల నిరసన ప్రకటించుటకై శ్రీ డాంగే తమ ప్రసంగంలో పేర్కొన్న శాంతియుత సమ్మె, శాంతియుత సత్యాగ్రహాలను రాష్ట్ర ఐ. ఎన్. టి. యు. సి. కార్యదర్శులు ప్రస్తావించి యిది వీటికి సంబంధం వున్నా లేకపోయినా భారతప్రభుత్వం అనుసరిస్తున్న సామ్యవాద విధానాలకు విఘాతం కలిగిస్తాయన్న అభిప్రాయాన్ని వెల్లడిస్తూ అధికవన్నుల పట్ల జరిపే ఆందోళన ప్రత్యేక కార్యక్రమమని దీనిని గురించి ఆయనకు, ఆయన వర్గానికి తెలియదన్నారు. నిర్బంధ పొదుపు ఉద్యమం పట్ల శ్రీ డాంగే చూపుతున్న వ్యతిరేకతలో అభివృద్ధి నిరోధక వర్గాల కూటమిలోని దక్షిణ వర్గంతో సంబంధమున్నదని యీ పథకంఅమలువల్ల కార్మికులకు లభించే భృతి మొత్తాల విలువ తగ్గగలదన్న భీతితో ఆయన ఈ అభిప్రాయానికి వచ్చారని అదినిరాధారమైన దని శ్రీ వేదుల ప్రభృతులు తెలుపుతూఐ.ఎన్. టి. యు.సి. నిర్బంధ పొదుపుఉద్యమం అమలుకు బలపరుస్తూ క్లేడ్ యూనియన్ కాంగ్రెసు జరుపు ఆందోళనకు ప్రతిగా ఒక ఉద్యమాన్ని నిర్వహించుటకు నిశ్చయించిందన్నారు, నిర్బంధ పొదుపు ఉద్యమము నిర్విఘ్నముగా అమలుజరుగుదోహదం చేయవలసిందని తనఅనుబంధకార్మికసంస్థలసభ్యులకు ఐ. ఎన్.టి.యు.సి.విజ్ఞప్తిచేసిందని రాష్ట్ర శాఖ కార్యదర్శులు తమ ప్రకటనలో తెలియజేశారు.

జాడ తెలియని 21 మందిగల బర్మావిమానం

రంగూన్, జూన్ 12

గత సోమవారం రంగూన్ నుండి ఉత్తరబర్మాలోని పుటాల్‌కు బయలుదేరిన బర్మాఎయిర్‌వేస్ యూనియన్ డకోటా విమానం అతిగతి ఏమైనదో ఇంతవరకు తెలియరాలేదు. దీనిలో 15 మంది ప్రయాణీకులు ఆరుగురు విమాన సిబ్బందిఉన్నారు.

బర్మా చైన్‌ఫిఫ్ ఆఫ్ స్టాఫ్ బ్రిగేడియర్ టిక్లిఫ్‌టు స్వంత ఆజమాయిషీలో ఈ విమానం కొరకై వెదకబడుతున్నది.

సింగరేణి గనులలో ఉత్పత్తి

హైద్రాబాదు, జూన్ 12

సింగరేణి బొగ్గుగనులనుండి 1963 ఫిబ్రవరి నెలలో 255844.2 టన్నుల బొగ్గు ఉత్పత్తి అయినది. 1962లో ఇదేమాసంలో ఈ గనులలో జరిగిన ఉత్పత్తి 231659.2 టన్నులు.

అస్సాంలో పాకిస్తానీల ప్రవేశం

తీవ్రసమస్యగా పరిణమిస్తున్నదని ప్రధానికి మెమోరాండం

గౌహతి, జూన్ 12

అస్సాం రాష్ట్రంలోకి పాకిస్తానీలు ఆక్రమంగావలసవస్తుండటంపై అస్సాం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి తీవ్రఆందోళనను వ్యక్తపరచింది.

ప్రధాని నెహ్రూకు అస్సాం పి.సి.సి. అందచేసిన మెమోరాండంలో పాకిస్తానీలు ప్రవేశిస్తుండటంవల్ల అస్సాం శాంతిభద్రతల పరిపోషణలోను దేశరక్షణలోను ఇబ్బందులు ఉత్పన్నమవుతున్నాయని తెలుపబడినది.

అస్సాం తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో ఏర్పాట్లనుపెంచి పాకిస్తానీల రాకను అరికట్టాలని అస్సాం పి.సి.సి. ప్రధానిని కోరింది. అస్సాంరాష్ట్రంలో ప్రవేశించే వారిని నిరోధించుటతో పాటు ఈవరకే వచ్చిన వారిని వెళ్ళగొట్టాలని సూచించింది.

ఈమధ్య అస్సాంరాష్ట్రాన్ని ప్రధాని పర్యటించినప్పుడు ఈ మెమోరాండం సమర్పింపబడింది. అస్సాం మరియు నేఫా ప్రజలమధ్య భావసమైక్యతకు కృషి చేయాలని గూడా ఈ మెమోరాండంలో సూచింపబడింది.

వంశధారపై ఇప్పటికి 8.30 లక్షల ఖర్చు

హైదరాబాదు, జూన్ 12

వంశధారా ప్రాజెక్టుపై 62—63 సంవత్సరాంతంవరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 8.30 లక్షలు ఖర్చు చేసింది.

వర్తమాన సంవత్సరంలో ప్రాజెక్టు ఖర్చుకింద లక్ష రూపాయలు కేటాయించబడ్డాయి.

వంశధారా ప్రాజెక్టునకు కేంద్ర జల విద్యుత్కమీషన్ అనుమతి ఇంకా లభించాల్సి ఉంది. ఈలోగా నీరడి బ్యారేజ్ ప్రాథమిక పనులు సాగించబడుతున్నాయి.

హైద్రాబాదులో రచయితల శిబిరం

జూన్ 19 నుండి జులై 2 వరకు

న్యూఢిల్లీ, జూన్ 12

కేంద్ర ప్రభుత్వ వైజ్ఞానికపరిశోధన సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ 1963 జూన్ 19 వ తేదీ నుంచి జూలై 2 వ తేదీ వరకు హైద్రాబాదులో రచయితల శిబిరం యేర్పాటు చేస్తున్నది. ఇందులో అన్ని భాషల వారికి ప్రాతినిధ్యం కల్పించ బడింది. ఆధునిక భారతీయ భాషలకు చెందిన రచయితలలో చెరి ఇద్దరు చొప్పున, ఇద్దరు సంస్కృత రచయితలను ఈ శిబిరానికి ఆహ్వానించడం జరిగింది.

సాహిత్యఅకాడమీవారినీ, జాతీయ పుస్తక సంస్థ ప్రతినిధులను ఈ శిబిరానికి పరిశీలకులుగా రావలసిందనిఆహ్వానించారు.

ఇందులో పాల్గొనే రచయితలతో కలిసి ఒక చోటే ఉంటారు. వారు ఉదయం చర్చలు, ఉపన్యాసాలకు హాజరౌతారు. మధ్యాహ్నం పూట వ్యాసపఠనం, బృంద చర్చాకార్యక్రమాల్లో పాల్గొంటారు. వీరిలో ప్రతి ఒక్కరూ వారి ఇష్టంవచ్చినవిషయంపై సుమారు 1500 పదాలకు మించని వ్యాసము ఒకటి చదువుతారు. అయితే ఆ విషయం రచయితలకు, అనువాదకులకు ఆసక్తి కలిగించేదిగా ఉండాలి. వీరికి కేంద్ర ప్రభుత్వ వైజ్ఞానిక పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ హైద్రాబాదులో రిజ్జి హోటల్ సమీపంలో శాసన సభా సభ్యుల హాస్టలులో వసతి ఏర్పాటు చేస్తున్నది. వీరి భోజనాలకు, వసతికి అయ్యే ఖర్చులు ప్రయాణపు ఖర్చులు అన్నీ కూడా భారత ప్రభుత్వమే భరిస్తుంది.

ఆహ్వానితులైన రచయితలను తమ వివిధ రచనల తాలూకు ప్రతులను వెంట తీసుకొని రావలసిందిగా కోరడమైంది. తద్వారా అవకాశం ఉంటే ఆయా రచనలు శిబిరంలో చదవడానికి ప్రదర్శనకు పెట్టడానికీ వీలౌతుంది.

ఈ శిబిరం నిర్వహించే నిర్దిష్ట కార్యక్రమాలలో ఒకటి అనువాదకులకు శిక్షణ ఇచ్చే నిమిత్తం విశ్వవిద్యాలయాలు లేదా అటువంటి ఇతరవిద్యా సంస్థలుఅనుసరింపదగుపాఠ్యక్రమాన్ని రూపొందించడం.

స్వదేశ సేవకై తిరిగి రండి

విదేశాల్లో ఉన్నత విద్యపొందిన భారతీయులకు రాష్ట్రపతి విజ్ఞప్తి

న్యూయార్క్, జూన్ 12

విదేశాలలో ఉన్నత విద్యాభ్యాస కావిస్తున్న భారతీయులు తమ అధ్యయనానంతరం తమ శక్తిసామర్థ్యాలను స్వదేశ ప్రయోజనాలకు వినియోగించే నిమిత్తం భారతదేశానికి రావలసిందిగా రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ విజ్ఞప్తి చేశారు.

డా॥ రాధాకృష్ణ 10 దినాల అమెరికా పర్యటన అనంతరము భారతీయ విద్యార్థులకు ఈ విజ్ఞప్తి కావించి ఏరిండియా విమానములో లండన్‌కు బైలుదేరి వెళ్ళారు.

గత రాత్రి మరి కార్యక్రమముగా ఆయన భారతీయ విద్యార్థుల సమ్మేళనంలో ప్రసంగించారు. ఇండియాలో ఎన్ని వైవిధ్యాలు గోచరిస్తున్నా పాలక యంత్రాంగము దృష్ట్యా ఒక్కటేననీ ఆర్థిక ప్రగతికై అది కృషి చేస్తున్నదని రాష్ట్రపతి వివరించారు.

ఈనాడు భారతావని దారిద్ర్యముతో, ఆకలిబాధతో, అవరి పూర్ణాహార సమస్యలతో తీవ్రముగా పోరాడుతున్నది. ఇక ప్రజలు యీ సమస్యలకు లొంగరాదని నిర్ణయించుకొని కృషి చేస్తున్నారన్నారు. ప్రతి పౌరుడుభారతీయుడైనందుకు గర్వించి సుఖంచాలన్న ఆశయముతో భారతదేశము పనిచేస్తున్నది. ప్రజల సంక్షేమానికి నైతిక భౌతిక స్థాయి పెంచుతున్నాం. ఇందుకై సాంకేతికశాస్త్రీయ నిపుణులు అవసరం. విదేశాలలో ఉన్నత విద్యనభ్యసించిన భారతీయులంతా స్వదేశానికి రావాలని విజ్ఞప్తి చేస్తున్నాను అని రాష్ట్రపతి అన్నారు.

అమెరికా పర్యటనానంతరం లండన్ వెళ్తున్న సందర్భంలో ఇండియా-అమెరికాల ఇతోధిక స్నేహసుహృద్భావాల నాశిస్తూ కెనెడీ వాషింగ్టన్ నుండి శుభసందేశాన్ని వీడ్కోలుగా రాష్ట్రపతికి పంపారు.

పంచాయతీ అధ్యక్షుల తొలగింపు

హైదరాబాద్, జూన్ 12

పశ్చిమ గోదావరిజిల్లా పోలవరం తాలూకా కరకపాడు పంచాయతీ అధ్యక్షుపదవినుంచి శ్రీవండివెంకన్నను 1963 జూన్ 15వతేదీనుంచి తొలగించడానికి కొవ్వూరు-రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు ఉత్తర్వుచేశారు.

గుంటూరు జిల్లా సత్తెనపల్లి తాలూకా జూపూడి పంచాయతీ అధ్యక్షుపదవినుంచి శ్రీ సంగచెన్నయ్యను 1963 జూన్ 11వ తేదీనుంచి తొలగిస్తూ గుంటూరు రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు ఉత్తర్వుచేశారు.

హిమాలయా భూగర్భ శాస్త్ర బోధన

ఈ నెల 15 నుండి వేసంగి పాఠశాల

న్యూఢిల్లీ, జూన్ 12

హిమాలయ భూగర్భ శాస్త్రాన్ని బోధించటానికిగాను వేసంగి పాఠశాల ఒకటి జూన్ 15 నుంచి జూన్ 25 దాకా సిమ్‌లాలో నిర్వహించబడుతుంది. భారత ప్రభుత్వానికి భూగర్భ శాస్త్ర సలహాదారు, భూగర్భ శాస్త్రములో నేషనల్ రిసర్చ్ ప్రొఫెసర్ అయిన డాక్టర్ డి. ఎన్. వాడియా ఈపాఠశాలకు డైరెక్టరుగావుంటారు.

కేంద్ర వైజ్ఞానిక పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ మంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ ఈ వేసంగి పాఠశాలకు గ్రాండ్ హోటల్‌లో ప్రారంభోత్సవం జరుపుతారు.

కేంద్ర వైజ్ఞానిక పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వ శాఖలోగడ 1962 లో మైసూరులోని కృష్ణరాజ్ సాగర్‌లో ఇటువంటి శిబిరమే ఒకటి నిర్వహించింది. రెండు వారాలపాటు నిర్వహింపబడిన ఈశిబిరంలో వివిధ భాషలకు చెందిన రచయితలు పాల్గొన్నారు.

లండన్‌కు రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ రాక

ఎలిజబత్ రాణి, బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ ప్రభృతుల స్వాగతం

లండన్, జూన్ 12

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడు పన్నెండు దినాల పర్యటనకై లండన్‌కు వచ్చారు. విరికి గాట్‌విక్ విమానాశ్రయములో బ్రిటిష్ రాజకుటుంబం పక్షాన రాణి మేనత్త స్వాగతంచెప్పింది. విమానాశ్రయం నుండి ప్రత్యేక కైలులో విక్టోరియా స్టేషన్‌కు రాగా అచ్చట ఎలిజబత్ రాణి ప్రిన్స్ ఫిలిప్, ప్రిన్సెస్ మార్గరెట్ ప్రిన్సెస్ మరినా బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ బ్రిటిష్ మంత్రిమండలి ఇతర సభ్యులు స్వాగతము చెప్పారు. లండన్‌లోని భారతీయ స్త్రీ పురుషులు చాలా మంది రాష్ట్రపతికి స్వాగతమివ్వడానికై విక్టోరియా స్టేషన్‌కు వచ్చారు.

రాష్ట్రపతిరాధాకృష్ణన్ రాణితోను ప్రిన్స్‌ఫిలిప్‌తోను కరచాలనంచేశారు. ఎలిజబత్ రాణి రాయల్ కుటుంబ సభ్యులను బ్రిటిష్ముఖ్యమంత్రి మాక్మిలన్ కామన్ వెల్తు వ్యవహారాల కార్యదర్శి డంకన్ సాన్డ్స్‌ను రాష్ట్రపతికి పరిచయం చేశారు.

విక్టోరియా స్టేషన్ నుండిబకింగ్‌హామ్ ప్యాలెస్‌వరకు రాష్ట్రపతి ఎలిజబత్ రాణి డ్యూక్ ఆరు గుర్రాల బగ్గీలో వెళ్లారు. మార్గానికి ఇరు ప్రక్కలా వేలాది లండన్ పౌరులు ఆసక్తితో రాష్ట్రపతికి స్వాగతం చెప్పారు.

నేడు బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ బకింగ్‌హామ్ ప్యాలెస్‌కు వెళ్ళి రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌నువ రామర్శించి వచ్చారు.

ఆచార్య భావేకు 3అంతస్తుల భవనదానం

కలకత్తా, జూన్ 12

సెంట్రల్ కలకత్తాలో ఒకటిన్నర లక్షల రూపాయల ఖరీదు చేసే మూడు అంతస్తుల భవనం ఆచార్య వినోబా భావేకు రేపు దానం ఇవ్వబడుతున్నది. ఈ భవనం యజమాని దుర్గాచరణ్ దుత్తా. పోయిన వేల శ్రీవినోబాభావే కలకత్తాకువచ్చినపుడు రు. 61 లక్షలవిలువచేసే భూములు లభించినవి. కలకత్తాలో వినోబాకు ఇవ్వబడేఇట్టి స్థిరాస్తుల నిర్వహణకై ముఖ్యమంత్రి పి. సి. సేన్ అధ్యక్షులుగా ఒక ట్రస్టు ఏర్పరచబడినది.

ఒరిస్సాలో ఆహార పరిస్థితి సంతృప్తికరం

ముఖ్యమంత్రి పట్నాయక్ ప్రకటన

భువనేశ్వర్, జూన్ 12

గత మూడు వారాలలో ప్రభుత్వం తీసుకున్న చర్యలవల్ల ఒరిస్సా రాష్ట్రములో బియ్యం నురియు వడ్ల పరిస్థితి సంతృప్తికరంగా మారిందని మార్కెటులో ధాన్యం కొనుగోలు దారులకు సరస ధరలలో లభిస్తున్నదని ఒరిస్సా ముఖ్యమంత్రి బి. పట్నాయక్ రేడియోలో మాట్లాడుతూ తెలిపారు.

అధికార భాషా సమస్య

ఇంగ్లీషును శాశ్వతంగా కొనసాగించాలనడం దారుణం

అదనపు భాషా ప్రతిపత్తి ఇంగ్లీషుకు కలదని ప్రధాని వివరణ

మద్రాస్, జూన్ 12

ఇంగ్లీషును శాశ్వతంగా అధికార మరియు జాతీయ భాషగా ఉంచడానికి రాజ్యాంగాన్ని సవరించాలని కోరేవారిని ప్రధాని నెహ్రూ నేడు తీవ్రంగా విమర్శించారు.

ఇక్కడ మెరీనాబీచ్‌లో తొంబది నిముషాల సేపు ప్రజ్వండమైన బహిరంగసభలో ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ ఈ కోర్కె సహింపరానిది దారుణమైనదని వర్ణించారు.

"మనంఇంగ్లీషును వాడకాం ఇంగ్లీషును ఉపయోగించడంలేదు. దాన్ని శాశ్వతంగా అధికారభాష చేయాలని కోరడంలేదు. ఈ కోర్కె ఆశ్చర్యాన్ని కల్గిస్తున్నది" అని అన్నారు. ఇది ప్రజలలో సన్నిహితత్వం ఏర్పరచుకునే పద్ధతి కాదని ప్రజలనుండి వేరుపడే వాదన ఇది అని అన్నారు ప్రధాని.

భాషా సమస్య కొందరిని ఉద్రేకపరచి ఉండవచ్చును. ఈ మధ్య పార్లమెంటు ఆమోదించిన అధికారభాషా బిల్లు ఉద్దేశ్యం 1965 తర్వాత ఇంగ్లీషు ఉపయోగానికిగల అడ్డంకిని తొలగించడమేను. రెండు మూడు సంవత్సరాల క్రింతం హిందేతరరాష్ట్రాల ప్రజలఅభీష్టానికి వ్యతిరేకంగా బలవంతంగా అధికారభాష విషయమై ఎట్టి నిర్ణయం తీసుకోబడదని హామీ ఇచ్చారు. మొన్న ఆమోదించిన బిల్లువల్ల ఇంగ్లీషుకు అదనపు భాషా ప్రతిపత్తి లభిస్తున్నది అని ప్రధాని విపరించారు.

బొంబాయికి రక్షణ మంత్రి చ్యవన్ రాక

బొంబాయి, జూన్ 12

భారత రక్షణమంత్రి వై.బి.చ్యవన్ నేటిమధ్యాహ్నం కలకత్తామెయిలులో బొంబాయికివచ్చారు. వీరివెంట శ్రీమతి చ్యవన్, సైనిక మెడికల్ స్పెషలిస్టు బ్రిగేడియర్ ఇందర్‌సింగ్ వచ్చారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎస్. ఎస్. కన్నమ్‌వార్ హోంమంత్రి వి. కె.సావంత్, రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్. టి. మోనే శ్రీ చ్యవన్‌కు స్టేషన్‌లో స్వాగతం చెప్పారు.

ప్రాథమిక విద్యా కేంద్ర సలహాబోర్డు సమావేశం

శ్రీనగర్, జూన్ 12

ప్రాథమికవిద్యాకేంద్ర సలహాబోర్డు సమావేశం నిన్న ఇక్కడ ప్రారంభమైనది. యు.ఎన్. ఢేబర్, ఆచార్య జుగుల్ కిశోర్, శ్రీమతి రేణుకారే ఈ సమావేశానికి హాజరయిన వారిలో కలరు. ప్రాథమికవిద్యా వ్యాప్తికి సంబంధించిన సమస్యల ఈ సమావేశం చర్చించగలదు.

పాకిస్తాన్‌తో చర్చలకు ఇండియా సంసిద్ధత

న్యూఢిల్లీ, జూన్ 12

అస్సాం ప్రదేశాలలో పాకిస్తానీ ముస్లింలు అక్రమంగా ప్రవేశిస్తుండటాన్ని గూర్చి పాకిస్తాన్‌తో మంత్రుల స్థాయిన భారత ప్రభుత్వం చర్చింపనిర్ధంగా ఉన్నదని అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది.

అలహాబాదు, జూన్ 12

గతరాత్రి అలహాబాదు జంక్షన్‌లో ఒక గూడ్సుబండి పైలెట్ ఇంజనుతో గుద్దుకొనడంతో రెండు వాగెన్‌లు పట్టాలు తప్పినవి. పైలెట్ ఇంజను డ్రైవరుతోసహా ముగ్గురికి స్వల్ప గాయాలు తగిలాయి.

చిన్నతరహా పరిశ్రమలకు స్టేటుబ్యాంకు అప్పులు

1962-63లో ఎక్కువ పారిశ్రామిక యూనిట్లకు లాభం

న్యూఢిల్లీ, జూన్ 12

1963 మార్చితో అంతమైన యేడాదిలో భారతదేశపు స్టేట్ బ్యాంకు చిన్నతరహా పారిశ్రామిక యూనిట్లకు యిచ్చిన అప్పుల మొత్తం రూ. 10,38.27 లక్షలనుంచి (1962 మార్చి 31 వరకు యిచ్చిన అప్పుల మొత్తం రూ. 1,302.20 లక్షలకు పెరిగింది. బ్యాంకుఅప్పులుయిచ్చినచిన్న యూనిట్ల సంఖ్యగూడా 2,917నుంచి 3289 పెరిగింది.

అప్పులకు పూచీపడే పథకాన్ని భారతదేశపు స్టేట్ బ్యాంకు పూర్తిగా వినియోగించుకుంటూనేవున్నది. 1963 జనవరి 1 నుంచి ఈ పథకం శాశ్వత పద్ధతిన అమలుపరచబడుతున్నది. భారతదేశపు స్టేట్ బ్యాంకు 1963 మార్చి 31 వరకు మంజూరుచేసిన మొత్తం రూ. 1302.20 లక్షలలోసు మొత్తం రు.640 20 లక్షలకు ఈ పథకం అనుసరిస్తున్నది. మిగతా అప్పును ఈ పథకం క్రిందకు తీసుకురావటానికి కృషి జరుగుతున్నది.

చిన్నతరహా పరిశ్రమలకు స్వల్ప కాలికము, దీర్ఘ కాలికము కాని మధ్యరకపు అప్పులను మంజూరు చేయటానికే ఈ బ్యాంకు ప్రత్యేకంగా శ్రద్ధ వహించింది. కొత్తయూనిట్లకుగూడా, అంటే అప్పులు తీసుకోటంలో బ్యాంకుతో అంతకుముందు సంబంధాలులేని యూనిట్లకు గూడా బ్యాంకు అప్పులు యిస్తున్నది. ఈ యూనిట్లకు మొత్తం రూ. 2.02 లక్షలు మంజూరు చేయబడింది.

దేశంలో అత్యవసర పరిస్థితి యేర్పడి వుండటం, రక్షణ వస్తువులను అధికంగా ఉత్పత్తి చేయవలసి వుండటంతో, డైరెక్టర్ జనరల్ ఆఫ్ సప్లయిస్ అండ్ డిస్పోజల్స్‌నుంచి గవర్నమెంటుఆర్డర్లనుపొందిన చిన్న యూనిట్లకు అవసరమైన అప్పులనుగూడా ఈ బ్యాంకు మంజూరు చేస్తున్నది.

చిన్నతరహా పరిశ్రమలకు డబ్బు మంజూరుచేయు విషయం చూడటానికై భారతదేశపు స్టేట్ బ్యాంకు యొక్క స్థానిక హెడ్ ఆఫీసుల ప్రత్యేకంగా అభివృద్ధి శాఖ ఒకటి ఏర్పాటు చేయబడింది.

యు. ఎస్. రోదసి పరిశోధనలు

వాషింగ్‌టన్, జూన్ 12

యునైటెడ్ స్టేట్సు ఇక ముందు రోదసి పరిశోధనలకై ఒక మనిషిగల రాకెట్‌ల పంపదని బహుశా 1964 సంవత్సర చివరిభాగంలో ఇద్దరురోదసి యాత్రికుల అంతరిక్షంలోకి పంపగలదని తెలుస్తున్నది.

కాశ్మీర్ ప్రజల ఇండియా అణచి పెడ్తున్నదట

ప్రసిడెంట్ ఆయూబ్‌ఖాన్ ఆరోపణ

రావల్పిండి, జూన్ 12

బలప్రయోగంద్వారా భారతదేశం జమ్మూ కాశ్మీర్‌ను ఆక్రమించుకున్నదని ఈ ఆక్రమణను పాకిస్తాన్ ఎల్లకాలం కొనసాగనివ్వదని ప్రసిడెంటు అయూబ్‌ఖాన్ ప్రకటించాడు.

పాకిస్తాన్ కృషివల్లనే ఇండియా-కాశ్మీర్ ప్రజల అణచిపెట్టుతున్నదనే సత్యం ప్రపంచానికి వెల్లడైందని అయూబ్‌ఖాన్ పెషావరులో తెలిపాడు.

పాకిస్తాన్ ఈ వివాదాన్ని శాంతియుతముగా,న్యాయసమ్మతంగా పరిష్కరించుకోదలుస్తున్నా భారతదేశమే యీ కృషిని ఫలవంతం చేయడములేదని అయూబ్‌ఖాన్ ఆరోపించాడు.

మహారాష్ట్రలో డాక్టర్ల కొరత

నివారణకు రాష్ట్రప్రభుత్వం తీసుకుంటున్న చర్య

బొంబాయి, జూన్ 12

మహారాష్ట్రలోని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో చేరే విద్యార్థులు వైద్య పట్టభద్రులై ఒకసంవత్సరం ఇంటర్న్‌షిప్‌ను పూర్తిచేసుకున్న తర్వాత రెండు సంవత్సరాలు రాష్ట్రప్రభుత్వం ఆస్పత్రులలో పని చేస్తామని బాండు వ్రాసి ఇవ్వవలసి ఉంటుంది. ఒకవేళ ప్రభుత్వసర్వీసులో రెండేళ్ల పాటు ఉండదలవనిచో ప్రభుత్వానికి రు.వేలు తిరిగి చెల్లించాలి.

ఆరోగ్య కేంద్రాలు ఆస్పత్రులలో కల డాక్టర్ల కొరతనివారణకు మహారాష్ట్రప్రభుత్వం ఈచర్యల సుకుంటున్నటుల ఆరోగ్యమంత్రి ఎం.డి. చౌదరి ప్రకటించారు.

అపురూప లిఖితగ్రంథం

మాస్కో, జూన్ 13

"పులి తోలు కప్పుకున్న వీరుడు" అన్న పోతారుస్తవేలి మహా కావ్యపు అపురూప లిఖిత ప్రతి ఇటీవల దొరికింది. ఇది నాలుగు వందల సంవత్సరాల నాటిది. జార్జియన్ విజ్ఞానశాస్త్ర పరిషత్తుకు చెందిన లిఖిత గ్రంథ సూచయానికి ఈ గ్రంథం యివ్వబడ్డది త్బిలిసి 1500 వార్షికోత్సవ సందర్భంగా ఆర్మీనియా ప్రభుత్వం ఈ లిఖిత కృతిని జార్జియన్ ప్రజలకు బహుకరించింది. మహా కారుణికుడైన ఆ జార్జియన్ కవి కృతి దీనితో సంపూర్ణంగా లభ్యమైనట్లేనని పండితులు అభిప్రాయపడుతున్నారు.

[ఎ. పి. యస్]

కల్తీ లేనట్టి

ఆవకాయకు నమ్మకమైన

కారప్పొడి

ఒక పర్యాయం వాడి చూడండి

మేఘజీ జీవరాజ్ షా

(SABA) బేగంబజార్ ఫోన్: 48024 హైద్రాబాద్

ఫుటుబాల్ కోచ్ రహీం మృతి

హైదరాబాదు, జూన్ 12

నేషనల్ - ఒలింపికు ఫుట్ బాల్ కోచ్, ఆంధ్రప్రదేశ్ ఫుట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి అగు ఎస్. ఎ. రహీం గతరాత్రి ఇక్కడ చనిపోయారు. ఆయన వయస్సు 54 సంవత్సరాలు. ఆయన నాల్గు నెలలుగా పట్ట కురుపు వ్యాధితో బాధపడుచూ ఉన్నారు. ఆయనకు ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలుకలరు. 1949 నుండి రహీం ఫుట్ బాల్ కోచ్ గా పనిచేశారు. రహీం పెద్ద కుమారుడు పైలెట్ ఆఫీసర్ ఎస్. ఎస్. హకీం కూడా ఫుట్ బాల్ ఆటగాడు

నేటి రాత్రి

వాసు ఫిలిమ్స్ (మద్రాసు)

భరోసా

తా: గురుదత్, ఆపారేఖా, మహమూద్, సుభాఖోటె.

దర్శకత్వం: కె. శంకర్. సంగీతం: రవి.

రాయల్ - హైదరాబాద్

మనోహర్ - సికింద్రాబాద్

ఆటలు: 3-15, 6-15, 9-30.

మరియు

మురారం జాల్నా — చిత్రలేఖ బీదర్

రమేష్ నిజామాబాద్

నేటి నుండి:

సారియా- బారంగాబాద్

—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

17 వ వారం

పుష్ప పిక్చర్స్ వారి:

వాల్ హంటర్

(ఈస్టుమన్ కలర్)

తా: శ్రీనారాయ్, ప్రదీప్ కుమార్, రెహమాన్, వీణ, జలీల్, జీవన్, హెలెన్, మినోముంతాజ్.

ప్రభాత్ - హైదరాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-30

—విజయ రిలీజ్.

11 వ వారం!

లలితా శివజ్యోతి ఫిలిమ్స్ వారి:

లవకుశ

సంపూర్ణ కలర్ చిత్రం.

బసంత్ - హైదరాబాద్

ఆటలు: 2-00, 6-00, 9-45.

నటరాజ్ - సికింద్రాబాద్

ఆటలు: 6-00, 9-45.

—ఛమ్రియా రిలీజ్.

తగ్గింపు రేట్లపై

నేడు

నటరాజ్ లో

సా॥ 2-30 గం॥

ప్రత్యేక మాట్నీ.

విజయ వారి:

చంద్రహారం

(తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, శ్రీరంజని, రేలంగి.

నేడు సా॥ 2-30 గం॥

ప్రత్యేక మ్యాట్నీ:

మాబాబు

తా: నాగేశ్వరరావు, సావిత్రి, రేలంగి, రాగిణి.

కమల్

బాదర్ ఘాట్, హైదరాబాద్.

శోభకృత్ సం॥ జ్యేష్ఠ బ॥ పష్ఠి

సా 4-29 దనిష్ఠ ఉ 9-51

సా వ 4-56 మొ: 6-30 వరకు

(శాలివాహన శకము: 28-8-1885)

13-6-1963 గురువారము

"కావున నింద్రియచేష్టల నేవలనికిఁ బోవ నీమి యింతకుముఖ్యంబై వడిగొను మనసు దిగువఁగా వలయును మగుడ దీనిఁ గనుఁగొను మనఘా."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

13 జూన్ 1963

గురు వారము

రాష్ట్రపతి సందేశము

—(o)—

భారత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ అమెరికా సంయుక్త రాష్ట్రాలలో పర్యటన ముగించుకొని ఇంగ్లండు దేశము చేరినారు. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో రాష్ట్రపతి పర్యటన విజయవంతముగాను, ఫలప్రదముగాను పూర్తియైనదని చెప్పవచ్చును. అమెరికా సంయుక్త రాష్ట్రాల ఉన్నతాధికార వర్గాలలో భారత దేశమును గూర్చి వ్యాపించియున్న అనుమానాలను చాలా మట్టుకు రాష్ట్రపతి నివారించినారని చెప్పవచ్చును, చైనాతో యేవిధమైన సర్దుబాటు భారత దేశము [illegible] ఇంగ్లండు, [illegible] దేశానికి యిచ్చిన ఆయుధ సహాయమును పాకిస్తాన్‌కు వ్యతిరేకముగా ఉపయోగించుట జరుగదనియు రాష్ట్రపతి స్పష్టీకరించినారు. నిజానికి యీ రెండు విషయాలు అమెరికాలో మన దేశమును గూర్చి వ్యాపించియున్న అనుమానాలకు ప్రధాన కారణాలు. ఇంతకు ముందు భారతదేశ ప్రతినిధులు యీవిషయమై కొంత కృషి గావించినప్పటికిని, ఆ కృషి సరియైన సత్ఫలితాలను యీయలేదు. ఈ పరిస్థితిలో రాష్ట్రపతి పర్యటన మిక్కిలి ప్రయోజనకారియై, భారతదేశపు సరిహద్దుల రక్షణకు అమెరికా నుండి సంపూర్ణ సహాయము సంపాదించుటకు బాగుగా తోడ్పడినది. ఇది సంతోషకరమైన సంగతి.

ఇంగ్లండులో గూడ రాష్ట్రపతి పర్యటన యీవిధముగానే జయప్రదము కాగలదని విశ్వసించవచ్చును. అయితే ఇంగ్లండు పర్యటనలో కొన్ని ప్రత్యేకమైన సమస్యలను యెదుర్కొనవలసియుండును ఇంగ్లండు రాజకీయ వర్గాలలో పాకిస్తాన్ పట్ల పక్షపాతము గల బలమైన మతాలు కనుపించుచున్నవి. ఈ వర్గాలకు మన విధానాలను సరియైన పద్ధతిలో నిర్వచించవలసియుండును. అంతేకాదు, హాంకాంగులో బ్రిటిష్ పరిపాలనకు సంబంధించిన ప్రయోజనాలతోపాటు చైనా-ఇంగ్లండుల మధ్య వ్యాపారము గూడ ఇంగ్లండు రాజకీయవర్గాలు తమ అభిప్రాయాలను రూపొందించుకొను సందర్భములో ప్రధానపాత్ర వహించుచున్నది, అందువలన ఇంగ్లండు రాజకీయ వర్గాలలో మన విధానాలను, అభిప్రాయాలను హర్షింపజేయు కృషి సమర్థవంతముగా జరుగవలసి యుండును. రాష్ట్రపతి పర్యటన ఇందుకు అవసరమైన ప్రాతిపదికను దృఢముగా నిర్మించగలదని ఆశించవచ్చును.

అమెరికా సంయుక్త రాష్ట్రాలలో రాష్ట్రపతి అనేక సభలలో ఉపన్యసించినారు, అన్నిటికన్న ముఖ్యమైన సమావేశము ఐక్యరాజ్య సమితి సమావేశము. ఈ సమావేశములో రాష్ట్రపతిగా వించిన ప్రసంగమునందు యిచ్చిన సందేశములో ప్రపంచ రాజ్యాలు బలప్రయోగమును విసర్జించి, మానవకోటి క్షేమము కొరకు శాంతియుత విధానాలను అనుసరించవలెనని ఉద్ఘాటించుట జరిగినది. భారత విదేశాంగ విధానమునకు యీ ఉద్ఘాటన ముఖ్య ప్రాతిపదికయై యున్నది. గడచిన సంవత్సరాలలో భారతదేశము అంతర్జాతీయ రాజకీయ రంగములో నిర్వహించినపాత్ర యీ ఉద్ఘాటనకు అనుగుణముగా నున్నది. ప్రపంచములో ఘోరమైన మారణాస్త్రాల ఉత్పత్తి పెరుగుచున్నది. ఉద్దేశపూర్వకముగానో, అనుద్దేశ పూర్వకముగానో ప్రపంచ సంఘర్షణ జరిగినచో సమస్త జగత్తు భస్మీపటలము కాగల ప్రమాదము స్పష్టముగా కనుపించుచున్నది. అందుచేత రాష్ట్రపతి ఐక్యరాజ్య సమితి వేదికనుండి విశ్వమానవ కల్యాణమునకు అవసరమైన సందేశమునిచ్చియున్నారు. ప్రపంచ రాజ్యాలువిడివిడిగా తమప్రయోజనాలను రక్షించుకొనుటకొరకు కృషిచేయుట సహజమే. కాని యీ కృషి విశ్వశాంతికి భంగకరముగా పరిణమించ గూడదు. ఐక్యరాజ్యసమితి లక్ష్యము గూడ ఇదియే. జాతీయత లోక కల్యాణమునకు భంగకరముకాగూడదు. గడచిన సంవత్సరాలలో ఐక్య [illegible] అత్యంత ప్రశంసనీయమైయున్నది. విశేషించి ఆహార, ఆరోగ్య, విద్యా, వైజ్ఞానికరంగాలలో ఐక్యరాజ్య సమితి అద్వితీయమైన అభివృద్ధిని సాధించినది. ప్రపంచ క్షేమానికి యీ అభివృద్ధి భవిష్యత్తులో యితోధికముగా జరుగవలసి యుండును. రాజకీయ రంగములో గూడ ఐక్యరాజ్య సమితి నిర్వహించిన పాత్ర సర్వవిధాల అభినందనీయమై యున్నది. భారత దేశము ఐక్యరాజ్య సమితితో సంపూర్ణముగా సహకరించినది. ఈ పరిస్థితిలో రాష్ట్రపతియిచ్చిన సందేశము సర్వవిధాల సముచితమై మానవాళికి సరియైన మార్గమును జూపించుచున్నది. ప్రపంచమును ఏక కుటుంబముగా రూపొందించుటకు ఐక్యరాజ్య సమితి కృషిగావించవలసియున్నది. ప్రపంచ రాజ్యాలు బలప్రయోగమును విసర్జించినప్పుడే యీ కృషి సఫలము కాగలదు.

మూడు అమెరికా సి-119 విమానాల రాక

అమెరికా అధికారిచే కేంద్రమంత్రి శ్రీ రఘురామయ్యకు అప్పగింత

న్యూఢిల్లీ, జూన్ 12

అమెరికా సైనిక ఆయుధ సహాయతా కార్యక్రమంక్రింద సి-119 బాక్సుకార్ రవాణా విమానాలు మూడు ఈ వేళ ఉదయం పాలం విమానాశ్రయం చేరాయి. అమెరికా చార్జిడి అఫేర్స్ టిమ్మాన్స్ కేంద్ర రక్షణ ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ రఘురామయ్యకు వాటిని అందజేశారు-

అమెరికానుండి నేడు చేరిన విమానాలవంటి రవాణా విమానాలు మొత్తం 24 చేరాలి. మొదటి జట్టూ విమానాలు నేడు చేరినప్పుడు వర్షం కురుస్తున్నది. సమర్పణోత్సవంలాంఛన ప్రాయంగా సాగింది.

భారత స్నేహ సద్భావాలలో పెద్ద మార్పు

నేపాల్ రాజు మహేంద్ర సంతృప్తి

ఖాట్మండు జూన్ 12

నేపాల్‌పట్ల భారతదేశ స్నేహసద్భావాల పరిస్థితి చాలా మారిందనీ ఈమార్పు నేపాల్‌కు ప్రయోజనకరమే కావున సద్వినియోగ పరుచుకోవాలనీ లేకుంటే ప్రస్తుత తరంవారేకాక ముస్ముందు తరాల నేపాలీయులు కూడా పశ్చాత్తాప పడవలసి వస్తుందనీ నేపాల్ రాజు మహేంద్ర నిన్న ప్రకటించారు.

నిన్న మహేంద్రరాజు 44 వ జన్మదినోత్సవ సందర్భంగా సన్మానపు విందు జరిగింది.

నేపాల్ రాజు మహేంద్ర మాట్లాడుతూ నేపాల్‌లో ఏర్పాటు చేయబడిన పంచాయతీ ప్రభుత్వాన్ని గురించి ప్రస్తావించారు. ఈ పంచాయతీ ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకిస్తున్న నేపాలీయుల నుద్దేశిస్తూ ఆయన స్వదేశం నుండే వెళ్ళిపోయి స్వదేశానికి అపకారం చేయతలపెట్టిన వారు తమ పద్ధతి సబబా కాదా అని పునరాలోచించుకోవలసి వచ్చిందన్నారు. అయినా ఇతరులమీద బాధ్యతపెట్టి మన లోపాలను కప్పిపుచ్చుకోజాలమని కూడా నేపాల్ రాజు అన్నారు.

నేపాల్ కుగల స్పష్టమైన లక్ష్యాలను స్నేహరాజ్యమైన భారతదేశం కూడా సరిగా అవగాహన చేసుకున్నదనీ దానితో మనపట్ల ఇండియా స్నేహసద్భావ పరిస్థితి చాలా మారిందని మహేంద్రరాజు అన్నారు.

నిన్న గొప్ప బహిరంగసభ, సైనిక విన్యాసం కూడా జరిగాయి.

మహేంద్రరాజు జన్మదినోత్సవవేడుకలు నేపాల్‌లో భారీయెత్తున సాగాయి. విందులు, వినోదాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, చిత్రకళా ప్రదర్శనలు జరిగాయి. రాణి రత్న కూడా ఒక విందు చేశారు.

ఈ సందర్భంగా 350 మంది ఖైదీలు విడుదల కావించబడ్డారు. ఆశియా చిత్రకళా ప్రదర్శనంలో భారతీయ చిత్రకారుల చిత్రాలు కూడా చేర్చబడ్డాయి. వినోద ప్రదర్శనల్లో భారతీయ మహిళలు నిర్వహించిన స్టాలును [illegible] ప్రారంభించిరి.

కేంద్రమంత్రిమాలవీయ వ్యవహారం

త్వరలోనే జస్టిస్ దాస్ నివేదిక సమర్పణ

న్యూఢిల్లీ, జూన్ 12

కేంద్రగనులు ఇంధనాలశాఖమంత్రి శ్రీ కె. డి. మాలవీయపైగల ఆరోపణలను విచారణ జరుపడానికి నియమించబడిన జస్టిస్ ఎస్. కె. దాస్ తన నివేదికను త్వరలోనే ప్రధానికి అందజేయనున్నట్లు తెలుస్తున్నది.

సిరాజుద్దీన్ సంస్థలతో మాలవీయకు సంబంధాలున్నాయన్న ఆరోపణలపై విచారణ జరుపబడుతున్నది. జస్టిస్ దాస్ సాక్షులందరనూ విచారించడం పూర్తియినదట.

కుర్దు తెగవారిపై సమరం ప్రారంభం

బాగ్దాదు, జూన్ 12

కుర్దుతెగవారిపై ఇరాకు ప్రభుత్వదళాలు నేడు తీవ్రచర్యలు తీసుకొని వారి విప్లవాన్ని అణచివేయ ప్రారంభించాయని బాగ్దాదు రేడియో ప్రకటించింది.

ఉత్తర ఇరాకులో కుర్దుతెగవారు నివసించే అనేక ప్రదేశాలు పూర్తిగా తుడిచి పెట్టాబడ్డాయనీ విప్లవకారులకు తీవ్రనష్టాలే సంభవించాయనీ బాగాదు రేడియో తెలిపింది.

భారత దేశాభివృద్ధికి రక్షణస్తోమత పెంపుదలకు అమెరికా సానుభూతితో సాయపడగలదని రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణకు అమెరికా అధ్యక్షుడు కెనెడి కావించిన వాగ్దానాన్ని ఈ సందర్భంగా టిమ్మాన్స్ ప్రస్తావించారు. శ్రీ రఘురామయ్య కృతజ్ఞతలు తెలిపారు.

అమెరికా సి-119 విమానాల ప్రధాన వైమానికుడు మేజరు ప్యూ క్రిగల్ లాగ్‌బుకును టిమ్మాన్స్‌కు అందివ్వగా ఆయన శ్రీ రఘురామయ్యకు సమర్పించారు. శ్రీ రఘురామయ్య లాగ్ బుకును ఏర్ మార్షల్ ఎ. ఎం. ఇంజనీరుకు అందజేశారు. సి-119 విమానాలు 10 వేల పౌన్లు బరువులో 250 మైళ్ళ వేగంతో ప్రయాణం చేయగలవు. ఇవి మోయగల గరిష్ట భారం 30 వేల పౌనులు,

ఇద్దరు రిక్షావాళ్లకు జైలు ప్రాప్తి

ఆడపిల్లలను వేధించారన్న ఆరోపణపై

హైదరాబాదు, జూన్ 12

షేకుచాంద్, అబ్దుల్ కరీం అనే యిద్దరు రిక్షావాలాలు మల్లేపల్లిలోని తాజ్‌మహల్ టాకీస్ దాపులలో ఆడపిల్లలను దుర్భాషలాడి వేధించారన్న ఆరోపణను నగర 7వ మేజిస్ట్రేటు శ్రీ జమాలుద్దీన్ మొన్న విచారించి వారిద్దరికి చెరి ఒక వారం జైలు శిక్ష విధించారు. పోలీసు సబిన్సుపెక్టర్ శ్రీ ఛిమ్మెన్ కుమార్ యీనేరస్తులిద్దరిపై చార్జిషీటు దాఖలు చేశారు.

× + + + ×

వ్యభిచారిణికి మందలింపు

కసేజాబేగం అనే యువతి వ్యభిచారవ్యాపార నిమిత్తం విటులనాకర్షిస్తున్నదని దీని పై ఫాబాదు పోలీసు అధికారులు దాఖలుచేసిన కేసును అదేమేజిస్ట్రేటు విచారించి నేరస్తురాలిని మందలించి విడుదల చేశారు.

+ + + + ×

కత్తి నేరాలకు జరిమానాలు

ఖైర్తాబాదులోని రీగల్ రెస్టారెంటు మేనేజరు హుస్సేన్ అలీ; హోటల్ యజమాని అబ్దుల్ వాహాబ్ అమీనీ అనువారలపై కత్తిపాలను నిల్వచేసి అమ్ముతున్నట్లు చేసిన ఆరోపణను నగరు 9వ మేజిస్ట్రేటు శ్రీ వి. ఏ. యాదగిరిరావు మొన్న విచారించి వారుభయులకు విడివిడిగా చెరి రూ 125లు జరిమానా విధిస్తూ జరిమానా చెల్లించని పక్షంలో 5 వారాలు కఠిన శిక్షఅనుభవించాలని తీర్పు చెప్పారు.

ఇదేనేరం చేసిన బాకారం వాస్తవ్యులు పి- రామమూర్తి యం- కృష్ణలకు చెరి రూ 3 వందలు జరిమానా విధిస్తూ నగర 6వ మేజిస్ట్రేటు శ్రీ ఐ. రామనారాయణరెడ్డి తీర్పు చెప్పారు.

(ఎ.ఎన్.ఎస్.)

పెంచలవరం పంచాయతి

ఉత్తమ పంచాయతిగా ఎన్నిక

తెనాలి, జూన్ 12

అమృతలూరు పంచాయతి సమితి ప్రారంభంలో 1962-63నందు పెంచలవరం పంచాయతిని ఉత్తమ పంచాయతిగా ఎన్నుకున్నారు.

పంచాయతి అధ్యక్షుడు శ్రీరాం గంగయ్యకు వెయ్యిరూపాయల బహుమతిని అందజేశారు. అమృతలూరు సమితి అధ్యక్షుడు శ్రీ జొన్నకూటి ఆదినారాయణ ఒక సమావేశం జరిపి ఈ బహుమతిని అందజేశారు.

బియ్యపు కడుగునీరు పోస్తే ఉప్పునీరు మంచినీరవుతుందట!

[మా విలేఖరి]

బోగిపేట, జూన్ 12

అందోలు- బోగిపేట పరిసర గ్రామాలలో పర్యటన చేస్తున్న మాజీ కమ్యూనిస్టు నాయకులు శ్రీ జి. ఎస్. గుప్తగారు ఉప్పునీటిని మంచినీటిగా మార్చు కొనే సులువూ తాన్ని ప్రచారం చేస్తున్నారు. బియ్యము కడిగిన పనికడుగు నీరు ప్రతిదినము 40 దినములు పోసిన ఉప్పు నీరు మంచినీరుగా మారగలదని, దీనిని పాటించి లాభ పడాలనీ శ్రీ జి. ఎస్. గుప్త సూచిస్తున్నారు. ప్రస్తుతము శ్రీ గుప్త ఉపాధ్యాయులుగా ఉన్నారు.

ప్రధాని మద్రాసు రాక

మద్రాసు, జూన్ 12

ప్రధాని శ్రీ నెహ్రూ మూడు దినాల మద్రాసు రాష్ట్ర పర్యటనపై నేటి మధ్యాహ్నము 12-15 లకు ప్రత్యేక వైకౌంట్ విమానములో ఇక్కడికి చేరారు. మీనంబాకం విమానాశ్రయములో ఆయనకు ఘనస్వాగతము ఇవ్వబడింది.

బిచ్‌కొండ-బాన్సువాడ రోడ్డు మంజూరు

మద్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ప్రారంభోత్సవ సభలో రాష్ట్రమంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి వెల్లడి

మద్నూర్, జూన్ 12

మద్నూర్‌లో యేర్పాటు చేయబడ్డ ప్రాథమిక ఆరోగ్యకేంద్రమునకు రాష్ట్రపరిషత్ సభ్యులు, పంచాయతీరాజ్ శాఖలమంత్రి డా॥ యం. చెన్నారెడ్డి యిటీవల ప్రారంభోత్సవం చేశారు. రాష్ట్రమంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి యిక్కడకు రాగానే ఆయనకు ఘన స్వాగతమివ్వబడినది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంలో నిజామాబాదు జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ సి. హెచ్. హనుమంతరెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర పరిషత్సభ్యుల మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డికి మద్నూర్ సమితి తరపున సమితి అధ్యక్షులు శ్రీ రామనాథ్ తమ్మెవార్ ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. వినతి పత్రంలో యీ క్రింది అంశాలున్నవి. ప్రభుత్వం కొన్ని పంచాయతీ సమితులను రద్దు చేయాలన్న ప్రతిపాదనను పరిశీలిస్తున్నదన్న అంశాన్ని పంచాయతీరాజ్ మంత్రి దృష్టికితెచ్చి యీ సమితిని యథాతథంగా వుంచవలసిందని వినతి పత్రంలో కోరబడినది. బిచ్‌కొండనుంచి బాన్సువాడకు రోడ్డును నిర్మించమని కౌలాస్‌కాల్వ ప్రాజెక్టును, గ్రామీణ విద్యుత్తు సరఫరాపథకం అమలు జరపుమని యు ఎన్. ఐ.సి.యు.ఎఫ్. వారి నాన్ని మందులను యీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సరఫరా చేయుమని దానిలో అభ్యర్థించబడినది.

శ్రీ నాగనాథ్ తమ్మెవార్ ఎం. ఎల్. ఏ. ప్రణాళికలు, పంచాయతీరాజ్‌శాఖలమంత్రికి స్వాగతంచెప్పారు. తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ శ్యాంబివారీ కర్రా మద్నూర్‌లోని పాఠశాలకు భవన వసతి లభించేటట్లు చూడవలసిందని మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డికి విజ్ఞప్తి చేశారు. పట్టణానికి మంచినీటి వసతి విద్యుత్తుసౌకర్యం కల్పించవలసిందని ఆయన తమ విజ్ఞప్తిలో కోరారు. సభాధ్యక్షులు శ్రీ హనుమంతరెడ్డి ప్రసంగిస్తూ కేంద్రం భవన నిర్మాణానికి రూ. 10 వేలు విరాళమిచ్చినదాత శ్రీ రామసుఖ్ బాలముకుంద్ ఇనానీని అభినందిస్తూ వైద్యఅవసరాలను తీర్చుకొనుటకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును వినియోగించుకోవలసిందని ప్రజలకువిజ్ఞప్తి చేశారు. పాఠశాల భవన నిర్మాణానికి అయ్యేఖర్చులో 25 శాతము మొత్తమును ప్రజలు విరాళంగాయిస్తే జిల్లా పరిషత్తు భవన నిర్మాణానికి పూనుకొంటుందన్నారు జిల్లాపరిషత్తునుంచి యీప్రాంతాన్ని వేరుచేసినట్లుభావించవద్దని గ్రామీణులకు హితవు చెప్పారాయన. మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి తమ ఉపన్యాసంలో మరాఠీ వచ్చిన ఉపాధ్యాయులు రాష్ట్రంలో చాలినంతమంది వున్నారని కావలసినంత మందిని యిక్కడకు పంపగలమని చెప్పారు. బిచ్‌కొండ-బాన్సువాడరోడ్డు మంజూరు అయినదని యీ రోడ్డు నిర్మాణం త్వరలో ప్రారంభం కాగలదని ఆయన తెలిపారు.

మద్నూర్ పట్టణానికి విద్యుచ్ఛక్తి సౌకర్యం త్వరలో కల్పించబడుతుందని పాఠశాల భవన నిర్మాణానికి కూడా శ్రీ రామసుఖ్ బాలముకుంద్ ఇనానీ విరాళమిచ్చి తోడ్పడగలరన్నారు. గ్రామాభ్యుదయానికి సోహదం చేయగల ఉత్తమ నాయకులను సృష్టించుటకై కృషిచేయాలని అధికార వర్గాలకు విజ్ఞప్తి చేశారాయన.

(చివరపేజి చూడుడు)

ప్రతిఘటన విరమించి వాలెస్ నిష్క్రమణ

రంగుజాతుల విచక్షణ కూడనిదనీ-ఆత్మశోధన చేసుకోవాలనీ కెనెడీ విజ్ఞప్తి

ఉస్కలూసా, (అలబామా), జూన్ 12

అలబామా యూనివర్సిటీలో ఇద్దరు నీగ్రో విద్యార్థుల ప్రవేశాన్ని చాలవరకూ నిరోధించిన రాష్ట్ర గవర్నర్ జార్జి వాలెస్ ఫెడరల్ సేనలు యూనివర్సిటీ ప్రాంగణంలోకి ప్రవేశించిన వాతావరణంలో తన ప్రతిఘటనోద్యమాన్ని విరమించి తన భవనానికి వెళ్ళిపోయాడు. నీగ్రో విద్యార్థులు యూనివర్సిటీలో ప్రవేశించారు.

నిన్న సాయంత్రం ఫెడరల్ సేనలు శకటాల్లోవచ్చి యూనివర్సిటీ ఆవరణలో ప్రవేశించాయి. కెనెడి ఉత్తర్వును ధిక్కరించి యూనివర్సిటీ భవన ద్వారంవద్ద ప్రతిఘటనోద్యమం ప్రారంభించిన అలబామా గవర్నర్ జార్జి వాలెస్ సేనల రాకను చూసి తన ఉద్యమాన్ని విరమించి కారులో ఎక్కి తనభవనానికి వెళ్ళిపోయాడు. అనంతరం మరో ప్రదేశంలో ఉంచబడిన నీగ్రో విద్యార్థులు యూనివర్సిటీ భవనంలో ప్రవేశించి విద్యార్థులుగా నమోదయ్యాయి.

(ఈ సంఘటకు సంబంధించిన తొలి వార్త మరోచోట యివ్వబడింది. సం॥)

జార్జి వాలెస్ మాంట్ గోమరీలోని తన ఎగ్జిక్యూటివ్ భవనానికి వెళ్ళేముందు ఒక ప్రకటనచేస్తూ ఫెడరల్ ఆధ్వర్యంక్రింద్రికి తేబడిన అలబామా రాష్ట్ర సైనికుల కిది చేదు మాత్ర అన్నాడు. ఈ సంఘటనలోని న్యాయ విరుద్ధాంశాలపై తానికపోరాటం సాగిస్తానని ప్రకటించి వాలెస్ కారు ఎక్కి వెళ్ళిపోయాడు.

కెనెడీ విజ్ఞప్తి

నీగ్రోలు తాము కోరుకున్న యూనివర్సిటీలో చేరి చదువుకొనే అవకాశం కల్పించడములో తోడ్పడవలసిందని ఈ సందర్భంగా ప్రతివారూ ఆత్మశోధన చేసుకోవలసిందనీ గత రాత్రి అమెరికా అధ్యక్షుడు కెనెడీ అమెరికన్‌లకు ఒక విజ్ఞప్తి చేశాడు. జార్జి వాలెస్ మొదట్లో నిరోధించినప్పటికీ నీగ్రో విద్యార్థుల ప్రవేశానికి అలబామా యూనివర్సిటీ విద్యార్థులు తోడ్పడి తమ బాధ్యతల్ని నిర్వహించారని కెనెడీ శ్లాఘించారు.

అమెరికాలో ఇకపై రంగుజాతుల విచక్షణ ఉండకుండా చట్టం చేయడానికి వచ్చేవారం అమెరికా కాంగ్రెసును కోరుతానని కెనెడీ అన్నాడు. ప్రస్తుత పరిస్థితి అమెరికాకు నైతిక పరీక్ష అన్నాడు ఏ రంగులో ఉన్నా అమెరికన్లందరూ ఒకేరకం హక్కులుండాల్సిందేనని కెనెడీ తెలిపాడు.

రాష్ట్రపతి రాకఅనంతరం హఫీజ్ రాజీనామా ఆమోదం

డా॥ గోపాలరెడ్డి కూడా మంత్రి పదవి నుండి వైదొలగాలని కోరుతున్నారట

న్యూఢిల్లీ, జూన్ 12

కేంద్ర ఇరిగేషన్ మంత్రి హాఫీజ్‌మహ్మదు ఇబ్రాహిం అమోహ ఉపఎన్నికలో ఓడిపోయిన ఫలితంగా తన పదవికి రాజీనామా ఇస్తూ ప్రధానికి వ్రాసిన లేఖకు ఈనెలచివరివారంలో అనుమతిలభిస్తుందనిఅనుకుంటున్నారు

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ ఇప్పుడు విదేశ పర్యటనలో ఉన్నందున హఫీజ్ మహ్మద్ ఇబ్రాహిం రాజీనామా ఇంకా ఆమోదింపబడలేదనీ డా॥ రాధాకృష్ణ స్వదేశానికి తిరిగి వచ్చిన విమ్మట నిర్ణయం తీసుకోబడుతుందనీ తెలుస్తున్నది.

రాష్ట్రపతి ఆగమనానంతరం రాజీనామా లేఖ ఆమోదింప బడుతుందని ప్రధాని శ్రీ నెహ్రూహాఫీజ్ మహ్మద్ ఇబ్రాహింకు తెలియచేసినట్లు కూడా అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది.

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ జూన్ 24కు ఢిల్లీ చేరతారు.

వైదొలగాలని డా॥ గోపాలరెడ్డి అభిలాష కూడా

కేంద్ర సమాచార మంత్రి డా॥ బెజవాడ గోపాలరెడ్డి కూడా తనను మంత్రి పదవినుండి తప్పించవలసిందనీ తన ఆరోగ్యం సరిగా ఉండడంలేదనీ ప్రధాని శ్రీ నెహ్రూకు తెలియజేశారని తెలుస్తున్నది.

నిన్న సాయంత్రం కేంద్ర మంత్రిమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి డా॥ గోపాలరెడ్డి హాజరుకాలేదని కూడా అభిజ్ఞవర్గాలవారు తెలుపుతున్నారు.

నాల్గో ప్రణాళికకు 22వేల కోట్ల వ్యయం అంచనా

ఐదో ప్రణాళిక నాటికి విదేశీ సహాయం అవసరం లేకుండా చేసుకోడానికి తలంపు

న్యూఢిల్లీ, జూన్ 12

భారతదేశ చతుర్థ పంచవర్ష ప్రణాళికరచనకు ఇప్పుడే అంచనాలు స్థిరపరుపబడుతున్న పరిస్థితుల్లో ప్లానింగ్ కమీషన్ వర్గాల ద్వారా తెలిసిన సమాచారాన్నిబట్టి నాల్గో ప్రణాళికకు 22 వేల కోట్ల వ్యయం అంచనా వేయబడుతున్నట్లు తెలుస్తున్నది.

దేశంలో ఆర్థిక స్వయం సమృద్ధతా కృషి ప్రగతి మార్గంనుండి వైదొలిగినట్లు కనిపిస్తున్న వాతావరణం తొలిగిపోవాలంటే 22 వేల కోట్ల వ్యయము అంచనా నాల్గో ప్రణాళికకు అవసరమని నిపుణులు భావిస్తున్నారు. జాతీయాదాయం పెరుగుదల రేటు 2.5 శాతం నుండి 5 శాతం లక్ష్యానికి చేరవలసిన ఆవశ్యకత ఉన్నట్లు ప్రణాళికా నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ 5 శాతం లక్ష్యం మూడో ప్రణాళికలోనే సాధి పబడి ఆ పిమ్మట ఆ శాతం 7 వరకు పెంచబడాల్సి ఉన్నదట.

నాల్గో ప్రణాళికా కాలంలో అభివృద్ధి పెరుగుదల రేటు 6 శాతం ఉండగలదట. కాగా 1960-61నాటి ధరల ప్రకారం తలసరి ఆదాయం రు.520కి పెరుగగలదనీఅంటే 1950-51స్థాయికి రెట్టింపు కాగలదనీ తెలుస్తున్నది.

సాధారణముగా రెండు పూటలా తిండి, బట్ట లభించాలంటే ఇతర అవసరాలు తీరాలంటే వ్యక్తి ఒక్కంటికి రు.35 అవసరమని నిపుణులు అంచనా వేశారు. 1975-76నాటికి నెలకు తలసరి వాడకం రు. 20 వరకయినా లక్ష్యం సాధించాలంటే జాతీయాదాయంలో 7 శాతం అభివృద్ధిని సాధించాలట. ఆ లక్ష్యసాధనకు అవసరమయ్యే పెట్టుబడిమొత్తం జాతీయాదాయంలో 20 శాతము ఉండాలని నిపుణులు లెక్కలుకట్టి నాల్గో ప్రణాళిక వ్యయం 22 వేల కోట్లు ఉండాలని తెలుపుతున్నారు.

ఎల్లకాలమూ విదేశీ సహాయముపై ఆధారపడడం అసాధ్యం కాబట్టి వచ్చే ఐదేళ్ళలోను విదేశీ సహాయావసరాన్ని సగానికి తగ్గించివేయాలని కూడా ప్లానింగ్ కమీషన్ భావిస్తున్నది. ఐదో ప్రణాళికనాటికి విదేశీ సహాయావశ్యకత లేకుండానే చేసుకోవాలని తలపెట్టబడింది.

మూడేళ్లుగా సూటికి నూరు శాతంఉత్తీర్ణత

తెనాలి, జూన్ 12

తెనాలి తాలూకా సంగం జాగర్లమూడిలోని శ్రీ కొత్త వెంకయ్య చౌదరి స్మారక జిల్లా పరిషత్తు హైస్కూలులో ఎస్.ఎస్.ఎల్.సి. పబ్లిక్ పరీక్షయందు సూటికి నూరుపాళ్ళు విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇది ఈ యేడేకాదు, గత మూడు సంవత్సరాలుగా ఈ పాఠశాల విద్యార్థులు 100 శాతం ప్యాసవుతున్నారు.

జాతీయైక్యతకు మరో కొత్త వారధి

మనదేశంలో నదులకు మత విషయంగా ఎంతో ప్రాముఖ్యముంది. వాటిని పవిత్రమైనవిగా పరిగణిస్తాం. దేవతలుగా ఆరాధిస్తాం. ఒక్కొక్క నదికి ఒక్కొక్క మహాత్మ్యం ఉన్నదని మన విశ్వాసం. నదులకు దేవతా శక్తులు ఉన్నాయనే భావం ప్రజలపై అపూర్వమైన ప్రభావం ప్రసరింప చేస్తున్నది. మన జాతీయ జీవనంలో ఈ భావం భావసమైక్యతకు దోహదకారి అయింది. ఆ నేతుశీతాచల దేశాన్ని పునీతం చేసే సప్త మహానదులను గురించి ప్రాచీన ఋషులు గానంచేశారు. శతాబ్దులుగా మనలో భావ సమైక్యతను పెంపొందిస్తూ వచ్చినవి ఆ గాథలే. కాని నదులు భావ సమైక్యతకు దోహదం చేసినట్లే ఒక్కొక్కప్పుడు ప్రజలను చీలదీయడానికి కూడా తోడ్పడతాయి. గంగా సింధునదీ మైదానం ఈ రెండు మహానదుల అనేక ఉపనదులతో పెనవేసుకు పోయింది. ఈ నదులకు ఇరుప్రక్కలా నివసించే వారి మధ్య రాకపోకలు యోతో ప్రమాద భూయిష్టమైనవి. ఇందుమూలముగా వాణిజ్యం దెబ్బతిన్నది. పరిశ్రమలు వృద్ధిచెందలేక పోయినవి. తగిన రాకపోకలు లేకపోవడం చేత దక్షిణ బీహారులో లభించే ఇనుము, బొగ్గు విద్యుచ్ఛక్తుల వల్ల ఉత్తర బీహారు ప్రజలు ప్రయోజనం పొందలేకపోతున్నారు. ఫలితం ఆ ప్రాంతం యింకా వెనకబడే ఉంది. అక్కడ పరిశ్రమలు వృద్ధిచెందక పోవడంచేత ప్రజలు యెక్కువగా వ్యవసాయం పైననే ఆధారపడవలసి వస్తున్నది. అయితే ప్రజా జీవనంలో మానసికంగానూ, ఆర్థికంగా నూ కూడా ఏర్పడిన ఈ అంతరాలనూ, విశేషాలనూ తొలగించడానికి మార్గదర్శి అయింది. ఆధునిక సాంకేతిక విప్లవం నదులవల్ల వేరు చేయబడిన ప్రజలను సన్నిహితం చేసేందుకు తగిన వంతెనలు నిర్మించే శక్తి సామర్థ్యాలు సమకూర్చింది.

ఈసాంకేతిక విజ్ఞానం బ్రహ్మపుత్రా నదిపైన వంతెన నిర్మించాలన్న యోజనకి 1910 లోనే అంకురార్పణ జరిగింది. అయితే ఆ యోచన ఫలించడానికి పూర్తిగా అర్ధ శతాబ్దం పాటు నిరీక్షించ వలసి వచ్చింది. 1960వ సంవత్సరం జనవరి నెలలో ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఈవంతెనకు శంకుస్థాపన చేశారు. ఆయనే మళ్ళీ దానిని లాంఛనప్రాయంగా రాకపోకలకు తెరిచారు. మూడున్నర యేండ్లు తిరక్కుండా ఈ వంతెన పూర్తయి ఈనాడు జాతి పురోగమనానికి చిహ్నముగానిల్చింది- ఈ వంతెన. జాతీయైక్యతకు మరో దృఢాధారబంధం ఈవంతెన. ఇది అత్యద్భుతమైన జాతీయ నిర్మాణం కూడా. దేశానికి పడమటి మూలన ఉన్న ఓఖా నించి తర్పు కొనఉన్న లీడోవరకూ 2 వేల మూడువందల 50 మైళ్ళ మేర మొట్ట మొదటిసారిగా ఎకాఎకి రైలు ప్రయాణానికి ఈ వంతెనవల్ల ఆస్కారం ఏర్పడింది. ఈశాన్యపు కొసను ఉన్నది దిబ్రూఘర్. బీహార్‌లోగల బెరౌనీవరకూ కాలు క్రింద పెట్టనక్కరలేకుండా రైలు ప్రయాణం సాగించవచ్చు ఈ వంతెన ధర్మమా అని. మధ్యలో ఒక రైలుదిగి మరో రైలు యెక్కడం, నదిని పడవల్లో దాటడం వంటి వెడద ఇహ ఉండదు. పిటన్నింటి కంటేనూ ముఖ్యం అస్సాంలోని ఉత్తర,దక్షిణ ప్రాంతాలప్రజలుమరింత సన్నిహితం అయ్యేందుకు ఈబ్రహ్మపుత్ర వంతెన దోహదకారి అవుతుంది.

మన ఇంజనీర్ల శక్తి సామర్థ్యాలకు కూడా ఈ వంతెన చక్కటి నిదర్శనం. దీని నమూనాలు తయారు చేయటం దగ్గరనించి నిర్మాణం వరకూ యావత్తు కార్యక్రమమూ మన ఇంజనీర్లే నిర్వహించారంటే నిజంగా గర్వించదగిన సంగతి. ఈవంతెన నిర్మాణములోగల క్లిష్ట సాంకేతికసమస్యలు విదేశీయులను కూడా ఆకర్షించాయి. మూడేండ్ల క్రితం వివిధ దేశాల ప్రతినిధులకు చెందిన ఒక పరిశీలక బృందం వారు ఈ వంతెన నిర్మిస్తూన్న స్థలం సందర్శించి వెళ్ళారు. బీహారులో గంగానదిపైన "మోకామా" వద్ద నిర్మించిన వంతెనలాగా దీనిని కూడా రెండంతస్థులుగా నిర్మించారు. ఒక అంతస్థులో రైలు మరో అంతస్థులో ఇతర వాహనాలూ రాకపోకలు సాగించటానికి వీలుగా-నిర్మించిన కట్టడం ఇది. నాలుగేళ్ళ క్రితం పూర్తయిన మోకామా వంతెన నిర్మాణ కృషికూడా యెంతో కష్టం మీదే సాగింది. గంగానదికి దక్షిణ తీరాన తూర్పునుండి పశ్చిమానికి చెందిన బ్రాడ్‌గేజ్ మార్గాన్ని ఉత్తర తీరాన ఈశాన్య రైల్వేకి చెందిన మీటర్ గేజి మార్గంతో బరౌనివద్ద అనుసంధానం చేసేందుకు నిర్మించినదే ఈ వంతెన. ఇరుగుపొరుగునఉన్న పశ్చిమబెంగాల్, బీహారు రాష్ట్రాలమధ్య రవాణా సౌకర్యాలు పెంపొందించడానికి ఈ వంతెన ఎంతో ముఖ్యమైనది.

ఈ యేడే ఫిబ్రవరి నెలలో మహానదిమీద 8 వేల అడుగుల నిడివిగల వంతెనపైన రాకపోకలు ఆరంభమయాయి. ఈ వంతెనవల్ల బీహారు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల మధ్య అన్ని కాలాలలోనూ ఉపయోగపడే రోడ్డు మార్గం ఏర్పడింది. ఆ నెలలోనే బీహారులో "తిరియాన్ సోన్" అనే చోట సోన్‌నదిపైన నిర్మించ దలచిన రెండుమైళ్ళ నిడివిగల వంతెనకు శంకుస్థాపన జరిగింది. ఇది పూర్తయితే ఆసియాలోకల్లా పెద్దవరాతనగా ఉంటుంది. ఢిల్లీ కలకత్తా నగరాల మధ్య పాకిస్తాన్ రోడ్డు రవాణా సౌకర్యం కూడా ఏర్పడుతుంది. దీనివల్ల దేశంలో నిర్మాణమయ్యే అనేక వంతెనల్లో బ్రహ్మపుత్ర వంతెన ఒక సరికొత్త వంతెనమాత్రమే. ఇటువంటి వెన్నో ఇంకా వెలియబోతున్నాయి. ——

మాజీసంస్థానాధిపతులు విడుదలచేసిన బంగారం

న్యూఢిల్లీ, జూన్ 12

మాజీ సంస్థానాధిపతులందరూకలిసి ఈ సంవత్సరం మార్చి ఆఖరుకు సుమారు 45,630 గ్రాముల బంగారాన్ని బంగారు బాండ్లలో పెట్టుబడి పెట్టినట్లు కేంద్ర హోంశాఖ ద్వారా తెలిసింది.

జోగిపేట క్లాక్‌టవర్ మరమ్మతు

మంజూరీ లభించికూడా ఆలస్యం

[గోలకొండ పత్రికవిలేఖరి]

జోగిపేట,జూన్ 12

జోగిపేటపట్టణములో పట్టణమధ్యనయున్న క్లాకుటవరులో గడియారం కొన్ని సంవత్సరంలనుండి చెడిపోయి చిలుముబట్టినది. దానిమరమ్మత్ చేయుటకు రెండు వెలలక్షితంరెండ వేల రూపాయలు పురపాలక సంఘము నుండి మంజూరు అయినది. అయినా యింతవరకు మరమ్మత్తు కార్యరూపము దాల్చలేదు. క్లాకుటవరుకు నలువైపుల కమీషన్ దుకాణములు, పారిశ్రామిక సంఘములు, బట్టల దుకాణములు, గ్రంథాలయములు యున్నందున ఆదివారం వేలాది సభలతో సంత కూడా జరుగును కావున క్లాకుటవరు గడియారమును వెంటనే పురపాలక సంఘమువారు, మరమ్మతు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

అగ్నిప్రమాదం: 5 వందల ఆస్తినష్టము

జోగిపేట పట్టణములో యీ నెల 4వ తేదీన మహ్మదీయకులానికి చెందిన ఒక వితంతువు యిల్లు కాలిపోయి సుమారు 5 వందల ఆస్తినష్టము జరిగింది.

ఏరువాక పున్నమ

జోగిపేట పట్టణములో ప్రతి సంవత్సరం జరిగినట్లు యీ సంవత్సరం గూడ ఈ నెల 7-8 తేదీల్లో ఏరువాక పున్నమ వైభవంగా జరిగినది. ఈ ఉత్సవము సందర్భంగా సైకిళ్ళు, సైకిలుమోటార్లు. చిన్న మోటార్లు, పశువులబండ్లు నలువైపుల వేగముగా తిరుగుతూ పోయినందున రద్దీలో పలువురికి గాయాలు తగిలినవి. స్థానిక పోలీసువారు ఏమీ భద్రతా ప్రయత్నాలు చేయలేదని తెలుస్తున్నది.

....——

రాష్ట్ర కాలరీల మజ్దూర్ సంఘ రామకృష్ణపూర్ శాఖ కార్యవర్గం

ఆదిలాబాదు, జూన్ 12

మంచిర్యాలలోని [ఐ. ఎన్. టి. యు. సి. కి చెందిన] రాష్ట్ర కాలరీల మజ్దూర్‌సంఘ రామకృష్ణపూరుశాఖ సభ్యులు యిటీవల సమావేశమై సంఘ అధ్యక్షపదవికి శ్రీ ఎం. ఫీమీరుద్దీన్‌ను యెన్నుకొన్నారు. సంఘ నూతన కార్యవర్గానికి యీ దిగువవారు ఎన్నికైనారు:

కార్యదర్శి శ్రీ ఎ. రఘురాములు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీ కె. రామదాస్, కోశాధికారి శ్రీ విఠల్. ఐ. ఎన్. టి. యు. సి. నాయకులు శ్రీ ఎన్. నారాయణరెడ్డి సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ సంఘమును పటిష్టము చేయుటకై కృషి చేయవలసిందని గనుల కార్మికులకు విజ్ఞప్తి చేస్తూ రాష్ట్ర ట్రేడు యూనియన్ కాంగ్రెసులో చేరవద్దని హితవుచెప్పారు.

యూనియన్ కార్యాలయ భవనమునకు వచ్చేనెలలో రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తిచే ప్రారంభోత్సవం జరిపించుటకుయూనియన్ సర్వసభ్య సమావేశం నిశ్చయించింది.

.....

తుపాకి కాల్పుల అభ్యాసం

హైద్రాబాదు, జూన్ 12

భారతసైన్యానికి చెందిన ఒక రెజిమెంటు మేడ్చల్ తాలూకా పామీర్‌పేట రేంజీలలో 1963జూన్ 18,14వ తేదీలలో ఉదయం 8 గంటలనుంచి సాయంత్రము 4 గంటలవరకు తుపాకి కాల్పుల అభ్యాసం చేస్తుంది.

కాల్పులు అభ్యాసం సమయంలో పశువులుకాని, మనుష్యులు కాని ప్రమాద ప్రాంతంలో వుండకూడదు. లేదా ప్రవేశించ కూడదు. రేంజీలో సైనికుద్యోగులు ఉపయోగించిన వస్తువులను వేటినీ ఎవ్వరూ ముట్టకూడదు. పేల్చిన తూటాలుకనిపిస్తే వాటివద్దకు ఎవ్వరూ వెళ్ళకూడదు. ఇలాంటి తూటాలు చాలా ప్రమాదమైనవి. వాటిని ఏమాత్రం కదిపినా ప్రాణహాని సంభవించవచ్చు.

కాల్పుల అభ్యాసం మూలముగా ప్రాణనష్టం కానీ ఆస్తినష్టం కానీ సంభవించినట్లయితే నష్ట పరిహారం కొరకు, సైనికోద్యోగుల పైట ఉండడానికి డిప్యూటు చేయబడే రెవెన్యూ అధికారికి నష్టంసంభవించిన తేదీనుంచి వారం రోజులలోగా దరఖాస్తులు దాఖలు చేయాలి. తరువాత వచ్చే దరఖాస్తులను స్వీకరించరు.

సరిహద్దురేఖపైది గువగ్రామాలుంటాయి:-

1. ఉప్పరపల్లి, 2. బొమ్మరిసుపేట 3. కేశవాపూర్. 4. అంకిరెడ్డిపల్లి. 5. గండినర్సంపల్లి, 6. ధర్మవరం, 7. గనసిపేట, 8. అంతాయ్‌పల్లి, 9, తాముకుంట.

చేనేత సాంకేతిక శిక్షణ కేంద్రం ఏర్పాటు

రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు వర్తమానం

హైద్రాబాదు, జూన్ 12

రాష్ట్రంలో చేనేత పరిశ్రమపయి ఆధారపడి జీవిస్తున్నవారు 13 నర లక్షల మంది ఉన్నారు. రాష్ట్రంలో 4 నర లక్షల మగ్గాలున్నాయి.

ఈ మగ్గాల్లో 2.58 లక్షల మగ్గాలు సహకార రంగంలో ఉన్నట్లు తెలుపబడుతున్నది.

చేనేత వస్త్రాల అమ్మకం విషయంలో 1961-62 లో 677 లక్షల ఆదాయం వచ్చింది. ఆ సంవత్సరం చేనేత వస్త్రం ఉత్పత్తి 654 లక్షల రూపాయల విలువమేరకు ఉంది. నూలు ఉత్పత్తి 9795 బేళ్ళు. కాని ఆంధ్రప్రదేశ్ అవసరాలు తీరాలంటే 16వేల బేళ్ళ నూలు నెల ఒక్కంటికి అవసరం.

చేనేత పరిశ్రమకు సంబంధించి ఒక సాంకేతిక శిక్షణ కేంద్రం ఏర్పాటునకు విజయవాడలోని ఆంధ్ర చేనేత పారిశ్రామిక సహకార సంఘం ఒక పథకాన్ని తయారు చేసింది. ఇప్పుడా పథకము పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తున్నది.

——....

రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సభల ముగింపు

నూతన అధ్యక్షులుగా శ్రీ కె. ఎల్. నరసింహారావు ఎన్నిక

హైద్రాబాదు, జూన్ 12

రాష్ట్ర ట్రేడు యూనియన్ కాంగ్రెస్ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీయుతులు కె. ఎల్. నరసింహారావు, యం. పి. ఎన్. సత్యనారాయణరెడ్డి యెన్నికైనారు. రాష్ట్ర ట్రేడు యూనియన్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి నుంచి వైదొలగుతున్న శ్రీ మక్దూం మొహియుద్దీన్ హైద్రాబాదు ట్రేడు యూనియన్ కాంగ్రెసుకు తర్వాత ఆంధ్రప్రదేశ్ ట్రేడు యూనియన్ కాంగ్రెసుకు అధ్యక్షులుగా వ్యవహరించారు.

నిన్న జరిగిన ట్రేడు యూనియన్ కాంగ్రెస్ వార్షిక మహాసభలకు చెందిన తుది సమావేశంలో సర్వ కార్యవర్గానికి తదితర కార్యవర్గ సభ్యుల యెన్నికలు జరిగాయి.

రాష్ట్ర ట్రేడు యూనియన్ కాంగ్రెసు తృతీయ వార్షిక మహాసభలు నిన్నసాయంత్రం జరిగిన సభతో ముగిశాయి. ఈ మహాసభలలో ఆమోదించబడ్డ పెక్కు తీర్మానాలలో ట్రేడు యూనియనిజం, ధరల పెరుగుదల, అధికపన్నులు. నిర్బంధ పొదుపు పథకాలు మొదలైనవాటికిచెందిన తీర్మానాలు చేరివున్నవి. రాష్ట్రము నలుమూలల నుంచి 537 మంది ప్రతినిధులు హాజరైనారు. గుంటూరు ప్రాంతము నుంచి వచ్చిన 68మంది మహిళా ప్రతినిధులు కూడా వీరిలో వున్నారు.

5 వేల కార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తున్న 50 మంది సౌభ్రాత్ర ప్రతినిధులు సభలలో పాల్గొన్నారు. ఈ మహాసభలకు ప్రతినిధులుగా హాజరైనవారిలో ముగ్గురు యం.పి. లు, 7గురు ఎం.ఎల్.ఏ. లు, ఇద్దరు శాసన మండలి సభ్యులు, 123 మంది మున్సిపల్ కౌన్సిలర్లు, 125 మంది పంచాయతీ అధ్యక్షులు కలరు. ఆంధ్రప్రదేశ్ ట్రేడు యూనియన్ కాంగ్రెసులో 1959-60 లో 67 వేల సభ్యత్వము ఉన్నదని అదే సంవత్సరంలో ఐ. ఎన్. టి. యు. సి. లో 12 వేల సభ్యత్వము వున్నదని ఆ యేడాది హింద్ మజ్దూర్ సభ్యత్వం 2వేలున్నదని 1961-62లో ఎ. పి. టి. యు. సి. సభ్యత్వం లక్షా25 వేలకు పెరిగిందని రాష్ట్ర ట్రేడు యూనియన్ కాంగ్రెస్ మహాసభల అధికార ప్రతినిధివల్ల తెలియవచ్చింది.

——

డామను ప్రజల ప్రాతినిధ్యపు డిమాండ్లు

బొంబాయి, జూన్ 12

గోవా అసెంబ్లీకి ఈ సంవత్సరాంతంలోగా ఎన్నికలు జరుగనున్నాయి. గోవా అసెంబ్లీలో డామన్‌కు మూడు స్థానాలు తప్పక కేటాయించబడాలని డామన్ ప్రజలు కోరుతున్నారని డామన్ ప్రజాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ జైకిషన్‌దాస్ దామానియా నేడిక్కడ విలేఖరులతో అన్నాడు.

రాజ్యసభలోగాని లోకసభలోగాని డామన్‌కు ఒకస్థానం ఉండాలనికూడా వారు కోరుతున్నారట. దాద్రా, నగరహవేలీలకు పార్లమెంటులో ప్రాతినిధ్యం కల్పించబడినప్పుడు డామనుకు కూడా తగు ప్రాతినిధ్యం ఉండడం అవసరమని ప్రజలు వాదిస్తున్నారని శ్రీజైకిషన్‌దాస్ తెలిపాడు.

ప్రధాని శ్రీ నెహ్రూను డామన్ పర్యటనకు రావలసిందిగా కూడా డామన్ ప్రజలు కోరుతున్నారని అతడు వెల్లడించాడు.

నిర్బంధ డిపాజిట్ పథకానికి వ్యతిరేకత

అవసరమైతే ఒక రోజు నిరసన సమ్మె కూడా సంభవమని శ్రీ డాంగే

హైద్రాబాదు, జూన్ 12

నిర్బంధ డిపాజిట్ పథకమునువ్యతిరేకించుటకై అవసరమైతే ఒకరోజు నిరసనసమ్మె జరుపుటకు అఖిల భారత ట్రేడు యూనియన్ కాంగ్రెస్ బొంబాయిశాఖ నిశ్చయించిందని ఎ. ఐ. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఏ. డాంగె నిన్న యిక్కడ చెప్పారు.

ఆత్యయిక పరిస్థితులలో స్టాక్ ఎక్స్‌ఛేంజీలలో వాయిదా వ్యాపారం సాగించుకొనుటకు ప్రభుత్వం అనుమతి యివ్వటం జరిగిందని యీ వ్యాపారానికి ఆత్యయిక పరిస్థితి వర్తించనప్పుడు యిక మిగతావాటికి అది వర్తించుటకు అవకాశములేదని. యీ పరిస్థితులలో మామూలు ధోరణిలోనే వ్యవహరించుటకు మేముకూడా నిశ్చయించటం జరిగిందన్నా రాయన.

రాష్ట్ర శాసన మండలి ప్రతిపక్ష నాయకులు శ్రీ మక్దుం అధ్యక్షతన నిన్న సాయంత్రం ప్రశాపగిర్జీ కోఠీలో జరిగిన బహిరంగసభలో శ్రీ డాంగే ప్రసంగిస్తూ పనివారికి పనికితగ్గ ప్రతిఫలం లేకపోతే వారు ప్రతిఫలానికి తగ్గట్టు పనిచేయవలసి వస్తుందన్నారు. చేసిన పనినిబట్టి కార్మికులకు దానికి తగ్గ ప్రతిఫలం ముట్టచెప్పాలన్నారు ఆయన.

శ్రీ డాంగే ప్రస్తుత దేశ పరిస్థితులను ప్రస్తావించి గత అక్టోబర్, నవంబరు నెలలలో చైనా దురాక్రమణ చర్యలు జరిపిన స్థితిలోలేవని, చైనా తనదళాలను ఉపసంహరించుకోవటము కూడా జరిగి పోయిందని ఉత్తర సరిహద్దుల పరిస్థితి యిప్పుడు ప్రశాంతంగా వున్నదని చెప్పాకు.

చైనా దురాక్రమణ చర్యలు ముగిసిన మీదట కార్మికులు పరిశ్రమల ఉత్పత్తి ప్రాముఖ్యమును గుర్తించి ఆదనపు వేళలలోకూడా క్రమపడి తద్వారా ఆర్జించిన మొత్తాలను రక్షణ నిధికి విరాళంగా యిచ్చారని శ్రీ డాంగే పేర్కొంటూ చివరకు అందు వచ్చిన ఫలితమేమిటని ప్రశ్నించారు. ధరలు పెరుగుదల, అధికపన్నుల విధింపు ఉద్యోగాల నుంచి సిబ్బందిని తొలగించినందువల్ల నిరుద్యోగ సమస్య తలెత్తటమే దానికి జవాబుచెప్పకోవలసి వస్తున్నదన్నారు. ఇదివరకు ఆదాయపు పన్నుమీద సర్‌చార్జి విధించబడిందని, దానితోపాటునిర్బంధ డిపాజిట్లు ప్రవేశపెట్టబడ్డాయని యిప్పుడు నిర్బంధ భీమాపథకం అమలు గురించి మాటలు జరుగుతున్నాయని అన్నారు. ధనహీనులైన పేద ప్రజానీకంపై పెక్కు నిర్బంధాలు విధించబడ్డాయని వీటిలో యేఒకటి కూడా ధనికవర్గానికి వర్తింపచేయలేదన్న అభిప్రాయాన్ని వెల్లడించారు. ఇది ఒక అపూర్వ సామ్యవాద పంథాగా వున్నదన్నారు.

మూడువందల కోట్ల రూపాయల ఆదాయాన్ని సమకూర్చిపెట్టే కొత్త పన్నుల ప్రతిపాదనలను వ్యతిరేకిస్తున్నప్పటికీ ఆదాయాన్ని సమకూర్చిపెట్టే ప్రత్యామ్నాయ మార్గాలను ఆలకించాలను సూచించా మన్నారాయన. తాముచేసిన సూచనలలో బ్యాంకులు, నూనె పరిశ్రమ, ఎగుమతి దిగుమతి వ్యాపారాలను జాతీయీకరణగురించి చేసిన సూచనలు చేరివున్నవని శ్రీ డాంగే వివరించారు.

అయితే పెట్టుబడిదారి వర్గం జోలికి పోవడానికి ప్రభుత్వం జంకుతున్నదని యీ కారణాన నిర్బంధ డిపాజిట్ల పథకాన్ని వ్యతిరేకించుటకు దానిని భగ్నం చేయుటకు తామునంకల్పించామన్నారు.

బ్యాంకుల జాతీయీకరణ, నూనె పరిశ్రమ, ఎగుమతి దిగుమతి వ్యాపారాలు జాతీయీకరణ చేయాలన్నదే భారత దేశంలోని ట్రేడ్ యూనియన్ ఉద్యమపు నేటి నినాదమని ఈ నినాద లక్ష్యాలను సాధించుటకై అవసరమైతే దేశవ్యాప్తంగా ఒక ఉద్యమం లేవదీయటం జరుగుతుందని శ్రీ డాంగే తెలిపారు. ఈ నినాద లక్ష్యాలను ప్రభుత్వ దృష్టికి తెచ్చుటకై తొలిదశ కార్యక్రమంగా పార్లమెంటుకు బృహత్తర పిటిషన్ నొకదానిని సమర్పించాలన్న నిర్ణయం తీసుకోబడిందన్నారు. ఈ పిటిషన్‌కు సంతకాలు సేకరించే కార్యక్రమం గురించి ప్రశ్నించే వారికి తెలిపిన జవాబులో యీ కార్యక్రమం దృష్ట్యా ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలవల్ల ప్రజల అసంతృప్తి వెల్లడికావడానికి వీలేర్పడుతుందని, దాని వల్ల మంచి ఫలితాలు అందిరాగలవని వివరించారాయన.



హైదాబాద్-ఎ

శుక్రవారం జూన్ 14

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-45 భక్తి రంజని, 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రస్తుతాంశం, 7-20 గాంధీమార్గము, 7-30 ఎస్. ఎల్. ఎన్ శాస్త్రి: వయొలిన్, 7-45 విఠల్ రావు యెల్లప్పాజాదవ్: క్లారినెట్, 8-00 అ-వా, 8-15 దేశభక్తి పాటలు: ఎస్. గోవిందాచారి, 8-30 మాలతీ పద్మనాభరావు, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 టి. కె. రంగాచారి, 1-30 విఠల్ రావ్ యెల్లప్పాజాదవ్: క్లారినెట్, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాదు బి వలె, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు' కార్యక్రమ వివరణ, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 మరాటీ శ్రోతలకు, 7-00 తె-వా, 7-15 గాంధీపద (ఉర్దూ), 7-30 హైదరాబాద్ బి వలె, 7-45 కర్ణాటక సంగీత కచేరీ, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 రాంగ్‌నంబర్ ప్లీజ్ నాటిక, 9-45 నాటిక [ఉర్దూ], 10-15 విఠల్ రావ్ యెల్లప్పాజాదవ్: క్లారినెట్, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి జనగణమన.

హైదాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 వాతావరణ సూచన. ఎస్. ఎల్. ఎన్. శాస్త్రి: వయొలిన్, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 జయభేరి రూపకం, 7-45 హైదరాబాదు ఎ వలె, 9-15 ఇండియా-చైనా భూతం, 9-30 హైదరాబాద్ ఎ వలె, 9-45 మాలతీ పద్మనాభరావు, 10-30 హైదరాబాదు ఎ వలె, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-45 భక్తి రంజని, 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 నేటి విశేషం, 7-20 గాంధీ మార్గము, 7-30 కె. అక్కాజీరావు: వీణ, 8-00 అం-వా, 8-15 హైద్రాబాదు వలె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము ఆమెనీడ కథానిక రచన: బుచ్చిబాబు. ప్రస్తుత విశేషము మన కర్తవ్యము ఫిల్మ్ సంగీతం, 1-00 శ్రీరంగం గోపాలరత్నం, 1-30 భారత దేశం: చైనా భూతము రూపకము, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతారణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము ప్రగామలక్ష్మి గ్రామీణ స్త్రీల కార్యక్రమము ఒక ఆదర్శ గ్రామము: రేడియో నివేదిక మీదు లోనపాట గ్రామవాణి రంగుల రాట్నం పిల్లల కార్యక్రమము ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము గేయం విశేషాలేమిటి చేయగల విన్నపములు, 7-30 జయభేరి రూపకము, 7-45 సంగీత కచేరీ, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఇండియా - చైనా భూతము, 9-30 నాటిక, 9-45 శ్రీ రంగం గోపాలరత్నం, 10-35 వాతారణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

సైగానులో పెగోడాలు మూసివేత

సైగాన్, జూన్ 12

నిన్న సైగాన్ వదీధిలో ఆత్మదహనం కావించుకున్న బౌద్ధభిక్షువు ఆత్మశాంతికి నేడు పెగోడాల్లో ప్రార్థనలనిమిత్తం బౌద్ధసన్యాసులు, సన్యాసినులు చేరుతుండడం గమనించి పోలీసులు పెగోడాల్ని మూసివేసి సీలు చేశారు.

మత పతాకాలను ఎగుర వేయరాదన్న ప్రభుత్వాజ్ఞలు ధిక్కరించబడి నేడు పెగోడాలపై బౌద్ధపతాకాలు అవనతంగా ఎగుర వేయబడ్డాయి. పెగోడాల్ని మూసివేసినా ఇదివరకు విలేఖరులను రానిచ్చేవారు, నేడు రానియలేదు.

నిన్న ఆత్మదహనం కావించుకున్న బౌద్ధభిక్షువు శవంఉన్న పెగోడాలోకి మాత్రం కొందరు సన్యాసినులను పోనిచ్చి అంత్యక్రియలకు హాజరుకమ్మన్నారు.

గతరాత్రి ఒక పెగోడాలో పోలీసులు చేయిచేసుకోగా 22మంది సన్యాసినులు గాయపడ్డారని ఒక వదంతి ప్రబలింది.

6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము ప్రగామలక్ష్మి గ్రామీణ స్త్రీల కార్యక్రమము ఒక ఆదర్శ గ్రామము: రేడియో నివేదిక మీదు లోనపాట గ్రామవాణి రంగుల రాట్నం పిల్లల కార్యక్రమము ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము గేయం విశేషాలేమిటి చేయగల విన్నపములు, 7-30 జయభేరి రూపకము, 7-45 సంగీత కచేరీ, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఇండియా - చైనా భూతము, 9-30 నాటిక, 9-45 శ్రీ రంగం గోపాలరత్నం, 10-35 వాతారణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

అప్రెంటిస్‌షిప్ తర్ఫీదు

నావల్ డాక్‌యార్డ్ అప్రెంటిస్ పాఠశాల, బొంబాయ్

నావల్ డాక్‌యార్డు అప్రెంటిస్ పాఠశాలలో "జనరల్" అప్రెంటిస్‌షిప్ (సివిలియన్) తర్ఫీదు నిమిత్తం బాలురను చేర్చుకొనడానికి ఒక పోటీపరీక్ష 1963 జూలై మరియు ఆగస్టు మాసాలలో జరుగుతుంది. ఈ పోటీపరీక్ష 1963 సెప్టెంబరు 1 వ తేదీనాటికి 15 మరియు 17 సంవత్సరాల మధ్య వయస్సుకల విద్యార్థులకు జరుగుతుంది; షెడ్యూల్డు కులాలు/ జాతులకు చెందిన విద్యార్థులకు ఈ వయఃపరిమితి 5 సంవత్సరాల వరకూ సడలింపబడుతుంది. అభ్యర్థులు రాబోయే సంవత్సరపు మెట్రిక్యులేషన్ లేక స్కూల్ ఫైనల్ పరీక్షలో కూర్చొనడానికి అర్హమైన తరగతిలో ఉత్తీర్ణులై వుండాలి.

ఖాళీలలో 12½ o/o షెడ్యూల్డు కులాలవారికి, 5 o/o షెడ్యూల్డు జాతుల వారికి కేటాయించబడినవి.

అభ్యర్థులకు ఉచితముగా భోజనము, బసవసతి, యూనిఫారపు దుస్తులు, నెలకు 25 రూపాయలు ఉపకారవేతనము ఇస్తారు.

దరఖాస్తు ఫారములు, తర్ఫీదు కాలములో బసవసతి, భోజనము, తర్ఫీదు పూర్తి కాగానే ఉద్యోగావకాశములు మొదలైన వివరాలు మీకు సమీపములో వున్న రిక్రూటింగ్ ఆఫీసు/ కేంద్రము నుండి పొందవచ్చును.

రిక్రూటింగ్ ఆఫీసు/ కేంద్రములో దరఖాస్తు ఫారము చేరవలసిన ఆఖరు తేదీ 1963 జూలై 13.

DA63/95

8 వ సంయుక్త వారం

అనుపమ ఫిలిమ్స్:

ఈడూజోడూ (తెలుగు)

★ జగ్గయ్య, జమున, గుమ్మడి, రమణారెడ్డి, సూర్యకాంతం.

కమల్-హైద్రాబాద్ రాజేశ్వర్-సికింద్రాబాద్

ఆటలు: 6-00 మరియు 9-30.

4వ వారం శ్రీ రామా-వరంగల్

—పూర్ణా పిక్చర్స్ రిలీజ్.

గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ డిపార్టుమెంట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్

ప్రకటన

1963-64 సంవత్సరానికై ది డొమిస్టిక్ సైన్స్ ట్రయినింగ్ కాలేజి, సికింద్రాబాద్‌లో

—ప్రవేశానికై దరఖాస్తులు—

డొమిస్టిక్ సైన్స్ ట్రయినింగ్ కాలేజి, రాణిగంజ్, సికింద్రాబాద్‌లో ఈ దిగువ నుదాహరించి

కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలలో గవర్నరు పర్యటన

హైద్రాబాద్, జూన్ 12

ఆంధ్రప్రదేశ్ గవర్నరు జనరల్ ఎస్. ఎం. శ్రీ నగేష్ కరీంనగర్ జిల్లా పర్యటన ముగింపులో, స్థానిక సమస్యలను స్వయంగా అవగాహన చేసుకోవడమే తమ ఈ పర్యటనోద్దేశ్యమైనట్లు వెల్లడించారు. జూన్ 10 వ తేదీ ఉదయంకరీంనగర్ కలెక్టరుబంగళాలో ఆయన స్థానిక పత్రికా ప్రతినిధులను కలుసుకున్నారు.

బహిరంగ సభలో ప్రసంగించడానికి ఎందుకు ఇచ్చగించడం లేదని ఒక పత్రికా ప్రతినిధి ప్రశ్నించగా దానికి సమాధానమిస్తూ, ఈ జిల్లాలో పర్యటించడం తమకు ఇదే మొదటిసారిఅనీ విభిన్న అంశాలను స్పష్టంగా పరిశీలించడమే తమకు తృప్తి కలిగించిందనీ గవర్నరు అన్నారు. పోలీస్ కమిషనర్, రామగుండం ధర్మల్ పథకం విస్తరణవంటి అభివృద్ధి కార్యక్రమాల విషయమై ప్రస్తావించి, త్వరలో ఈలక్ష్యాలు నెరవేరగలవని ఆయన ఆశాభావం ప్రకటించారు. ఈ జిల్లాలో నేడ్యవు నీటి పారుదల సరిగా లేదనీ, దీనిని అభివృద్ధి పరచడానికి చర్యలు తీసుకోవాలనీ ఆయన అన్నారు.

పత్రికా ప్రతినిధులు అడిగిన మరో ప్రశ్నకు జవాబిస్తూ గ్రామీణస్వచ్ఛంద సేవకదళం, దేశ రక్షణకై ప్రజలుసుశిక్షణ పొందడానికి దైవం ఇచ్చిన ఒక మహదావకాశమని అన్నారు. ప్రజానీకంలో రక్షణపట్ల చైతన్యం కలిగించి మాతృభూమికివారిసేవలనువినియోగపరచడానికి ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించిందని ఆయన అన్నారు. గ్రామీణ స్వచ్ఛంద సేవక దళం ప్రజలలో సత్భావాన్ని సామూహిక చైతన్యాన్ని కలిగిస్తుందని ఆయన ఉద్ఘాటించారు. సాహసోపేతమైన లక్ష్యసాధనకు ఇది తోడ్పడుతుందని కూడా ఆయన అన్నారు.

తరువాత జనరల్ శ్రీ నగేశ్ పోచంపాడుప్రాజెక్టు స్థలానికి వెళ్ళుతూ మార్గంలో కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నీ, పోడూరుకమ్మరి కేంద్రాన్నీ, మెట్పల్లి ఖాదీకేంద్రాన్నీ సందర్శించారు.

ఆ రోజు సాయంత్రం ఆయనస్థానిక అధికార్లు, ప్రాజెక్టు ఇంజనీర్లు వెంటరాగా పోచంపాడు ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించారు. ఇంజనీర్లు పటాల ద్వారా ప్రాజెక్టుకు సంబంధించిన విభిన్నాంశాలను విశదీకరించారు. గవర్నరు వివిధ విషయాలను శ్రద్ధగా తెలుసుకున్నారు.

అంతకుపూర్వం జూన్ 9వ తేదీన గవర్నరు పెద్దపల్లి, రామగుండం, జనగామలను సందర్శించారు. పెద్దపల్లి లో ఆయన పట్టణ సంఘము అధ్యక్షుడు, సభ్యులనుకలుసుకున్న పిమ్మట పెద్దపల్లి, కమన్‌పూర్, సుల్తానాబాద్ బ్లాకుల గ్రామీణ స్వచ్ఛంద సేవకదళం రక్షణ శ్రామిక బ్యాంకులకు చెందిన 600 మంది సభ్యులు స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సమర్పించిన గౌరవ వందనంస్వీకరించారు. గ్రామీణ స్వచ్ఛంద సేవక దళం, రక్షణ శ్రామిక బ్యాంకుల సభ్యులు జరిపినవిన్యాసాలు ఆకర్షణీయంగా, ఉద్రేక పూరితంగా వున్నాయి. విన్యాసకులు చేసిన దేశ రక్షణ ప్రమాణ స్వీకారముతో ఉన్నత పాఠశాలావరణ మారుమ్రోగింది. గౌరవ వందనం స్వీకరించడానికి పూర్వం గవర్నరు జాతీయపతాకాన్ని ఎగుర వేశారు.

తరువాత రామగుండంవెళ్ళి విద్యుత్కేంద్రంలోని వివిధ విభాగాలను చూశారు. కూలింగ్ టవరన్ కూడా ఆయన చూశారు. జనగామలో గవర్నరు పనివారల కాలనీని, కాలనీ చికిత్సాంశాలనూ, ఏడవ నెంబర్ ఇంక్లయిన్ గనినీ, జొగ్గు స్క్రీనింగ్ యంత్రాగారాన్ని సందర్శించారు.

ఈ జిల్లాలో గవర్నరు పర్యటించిన సందర్భముగా రక్షణ సర్టిఫికెట్లకు ఒక లక్షరూపాయలను మదుపు పెట్టారు. వేములవాడ దేవాలయ సంఘం జిల్లా సహకార కేంద్ర బ్యాంకులు వరుసగా రు.50 వేలు, రు.40 వేలు, కరీంనగర్ క్లబ్ రు. 10 వేలుఇచ్చాయి. ఈజిల్లా జాతీయ రక్షణనిధి లక్ష్యం రు. 11.25 లక్షలుగాక ఇప్పటికి రు. 18 లక్షలకు పైగా రొక్క రూపంలో విరాళాలు లభించాయి.

కెనెడీ ఉత్తర్వులకు అలబామా గవర్నర్ ధిక్కరణ

టస్కలూసా (అలబామా), జూన్ 12

కేవలం తెల్లవారికి మాత్రమే పరిమితమైన అలబామా యూనివర్సిటీలో ఇద్దరు నీగ్రో విద్యార్థుల ప్రవేశాన్ని నిరోధించడానికి నిర్ణయించుకున్న అలబామా రాష్ట్రగవర్నరు జార్జివాలెస్ నిన్న అమెరికా అధ్యక్షుడు కెనడీ ఉత్తర్వుల్ని కూడా ధిక్కరించాడు.

నీగ్రోవిద్యార్థులు యూనివర్సిటీలో ప్రవేశించడానికి వచ్చినప్పుడు దారికి అడ్డంగా నిలువ నిర్ణయించుకున్న అలబామా గవర్నరును అలా చేయవద్దని, అలబామా విడిచిపొమ్మనీ అధ్యక్షుడు కెనెడీ ఉత్తర్వు చేసిన విషయము పాఠకులకు తెలిసినదే.

అమెరికా డిప్యూటీ అటార్నీ జనరల్ నికోలాస్ కట్జెన్‌బా యూనివర్సిటీ వద్ద హాజరై అలబామా గవర్నరు వాలెస్‌ను దారికి అడ్డం తొలగవలసిందిగా మూడుసార్లు హెచ్చరించాడు. మూడుసార్లూకూడా వాలెస్ ఈ హెచ్చరికను నిర్లక్ష్యపరిచాడు.

ఫెడరల్ అధికారులు అలబామా యూనివర్సిటీలో చేరుతున్న ఇద్దరు నీగ్రోలను- ఒక రు మిస్ వివియన్ మెలోన్(20 , మరొకరు జేమ్స్‌హుడ్ (20)లను ప్రత్యేక ప్రదేశానికి వెంట తీసుకవెళ్లారు. వారు నేడున మోదుచేయబడుతారనీ రేపటినుండి తరగతులకు వెళ్తారనీ డిప్యూటీ అటార్నీ జనరల్ నిన్న అన్నాడు.

అలబామా యూనివర్సిటీ ప్రాంతములో సేనల్ని నిరవధికంగా నిలువవలసిందని అధ్యక్షుడు కెనెడీ రక్షణ కార్యదర్శి రాబర్టు మ్‌నమరాను ఆదేశించాడు కూడా.

నల్లరు అమెరికన్ నూర్షళ్ళు, ఇద్దరు నీగ్రో విద్యార్థులను వెంట బెట్టుకొని రాగా రాబర్టువాలెస్ దారినుండి వైదొలగక అలబామా వ్యవహారాల్లో ఫెడరల్ జోక్యము రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ 5 పేజీల ప్రకటన చదవడము ప్రారంభించాడు. మార్షళ్ళు ఆతనిని ప్రక్కకు తొలగమని చెప్పినా ఆతడు ప్రకటన చదవడమే జవాబుగా పెట్టుకున్నాడు.

తర్వాత అధికారులు నీగ్రో విద్యార్థులను వేరే ప్రదేశానికి తీసుకవెళ్ళి నమోదు చేయించారు.

కార్మిక సంఘాల నమోదు

హైద్రాబాదు, జూన్ 12

వరంగల్ డివిజన్ విద్యుచ్ఛక్తి ఉద్యోగుల సంఘాన్ని కార్మిక సంఘాల చట్టం క్రింద నమోదు చేశారు. దీని అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా శ్రీయుతులు వి. రాజేశ్వరరావు, ఎం. సల్వపతిగారలు వ్యవహరిస్తున్నారు.

హైద్రాబాదులోని వైశ్య బ్యాంకు ఉద్యోగుల సంఘాన్ని పైచట్టం క్రింద నమోదు చేశారు. ఈ సంఘానికి శ్రీ పి. వివేకానందరావు అధ్యక్షుడు, శ్రీ మాణిక్యం ప్రధాన కార్యదర్శి.

రాజమండ్రిలోని ఇత్తడి పనివారల సంఘాన్ని ఇదే చటం క్రింద నమోదు చేశారు. దీని అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీయుతులు బంతుచిన్న, ద్వారపూడి సాంబమూర్తి.

లీనీకరణోద్యమ నాయకుడు రణపర్సు హత్య?

జాక్సన్ (మిసిసిపీ , జూన్ 12

లీనీకరణోద్యమ నాయకుడు ఎడ్వర్ ఈవర్సును కాల్చి చంపివేసినట్లు జాన్సన్ నగర పోలీసులు నేడు ప్రకటించారు.

రంగు జాతులవారి అభివృద్ధికై పాటుపడే జాతీయసంఘము మిసిసిపీ ఫీల్డు కార్యదర్శిగా ఎడ్వర్ ఈవర్స్ పనిచేస్తూ వచ్చాడు. మిసిసిపీ రాజధాని జాక్సన్‌లో రంగు జాతుల విచక్షణకు వ్యతిరేకముగా నిరసన ప్రదర్శనలు ఎడ్వర్ ఈవర్స్ నిర్వహిస్తూ వచ్చారు కూడా.

ఎడ్వర్ ఈవర్స్ హత్య వ్యవహారముపై పోలీసులు వివరాలిప్పుడే అందజేయ జాలమని తెలిపారు.

ఈవర్స్ వయస్సు 37. ఆతనికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. 9 సంవత్సరాలుగా ఈ ఉద్యమములో కార్యదర్శి ఉద్యోగము (ప్రతి ఫలము తీసుకొని) నిర్వహిస్తున్నాడు. గత రాత్రి ఆతడు ఒక లీనీకరణోద్యమ సభకు హాజరై ఇంటికి వచ్చి కారు దిగుతుండగా ఆతనిని వెనుకనుండి కాల్చగా పావు గంట తర్వాత ఆసుపత్రిలో చనిపోయాడు.

ఈసంఘటన జరిగిన తర్వాత కొన్ని గంటలకు తెల్లవారి మధ్య- నీగ్రోల మధ్య తీవ్ర సంఘర్షణలు మేరీల్యాండ్‌లోని కేంబ్రిడ్జిలో ప్రారంభమయ్యాయి. కేంబ్రిడ్జి తెల్లవారి వ్యాపార కేంద్రాలలో మూడుచోట్లఅగ్నిప్రమాదాలు కూడా సంభవించాయి.

అధ్యక్షుడు కెనెడీ తన పౌరస్వత్వ హక్కుల చట్టాన్ని అమలు పరచడానికే కృతనిశ్చయుడై తే వాషింగ్‌టన్‌లోకూడా శాంతి భద్రతలకు భంగము కలుగ గలదని సెన్‌టర్ అవెన్ ఎలాండర్ (డెమోక్రాట్, లూసియానా) ఒక ప్రకటన చేశాడు.

సెకండరీ స్కూళ్లు ఎదుర్కొంటున్న సమస్యలు

నగర విద్యార్థుల అడ్మిషన్ల విషయంలో

హైద్రాబాదు, జూన్ 12

హైద్రాబాదు నగరంలోని సెకండరీ స్కూళ్ళ ప్రధానోపాధ్యాయుల సమావేశమొకటి నిన్న నాంపల్లిలోని ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలో (బల్లె) జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ సోమసుందరం అధ్యక్షతన జరిగింది. విద్యార్థులను చేర్చుకొనే విషయంలో వివిధ స్కూళ్ళలో యెదురవుతున్న సమస్యలపట్ల శ్రీ సోమసుందరం విస్తృతంగా చెల్లించి యీ సందర్భంలో కలిగ కొలది సాయపడగలమని హెడ్మాస్టర్లకు హామీయిచ్చినట్లు తెలుస్తున్నది. విద్యార్థుల అడ్మిషన్లతోటే కాలాన్ని వెళ్ళబుచ్చకుండా సమర్థతతో సంస్థలను నిర్వహించుటకు పూనుకోవలసిందని తరగతుల నిర్వహణకు త్వరలో పూనుకోవలసిందని ప్రధానోపాధ్యాయులకు ఆయన విజ్ఞప్తి చేసినట్లు తెలుపబడుచున్నది. స్కూళ్ళలో చేర్చుకొన్న విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించవలసినదని ఆయా స్కూళ్ళ హెడ్మాస్టర్లను విద్యాశాఖాధికారి కోరారట. బల్లెలోని స్కూళ్ళు సమర్థవంతంగా నిర్వహించుటకై రూపొందించబడ్డ కార్యక్రమం అమలు జరుపుటకై వివిధ సన్నాహ సంఘాలేర్పాటు చేయబడ్డాయి. కమిటీల కన్వీనర్‌గా నాంపల్లి మిడిల్ స్కూలు హెడ్మాస్టర్ శ్రీ బి. ఎల్. ఠాకూర్ యెన్నికైనారు.

(ఎ. ఎన్ ఎస్.)

(రెండవపేజి తరువాయి)

శ్రీ ముసీరుద్దీన్ సిద్దికి కుటుంబనియంత్రణపై ఒకపద్యాన్ని సభలో చదివారు. శ్రీ రామనాథ్ తమ్మెవార్ వందనసమర్పణ చేశారు. జాతీయ గీతాలాపనతో సభ ముగిసింది.

కందేర్‌పల్లిలో స్కూలుభవన ప్రారంభోత్సవం

ఈ కార్యక్రమానికి ముందు.రాష్ట్ర ప్రణాళికలు పంచాయతీరాజ్ శాఖల మంత్రిడా॥ ఎం.చెన్నారెడ్డి మద్నూర్ బ్లాక్‌కుచెందిన కందేర్‌పల్లిలోని పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం చేశారు.

మాల్టా స్వాతంత్ర్య సమాలోచనలు

వచ్చే నెలలో లండన్‌లో

లండన్, జూన్ 12

మాల్టాకు స్వాతంత్ర్యం లభింపచేసే సమస్యపై మంతనాలు జరిపేందుకు ఒక సమావేశం లండనులో వచ్చేనెలలో జరుగుతుంది. మాల్టా మంత్రులతో వారంరోజులు చర్చలు జరిపి వాలెట్టా నుంచి లండన్‌కు బయలుదేరేముందు కామన్‌వెల్తు వ్యవహారాలూ, పలు సలశాఖ మంత్రి శ్రీ డంకన్ శాన్స్ జూన్ 6 న ఈ సంగతి చెప్పారు. లండన్ సమావేశానికి ప్రతినిధులను పంపించవలసినదిగా మాల్టాలోని వివిధ రాజకీయ పక్షములనూ ఆహ్వానించుతారు. తమలో తమకు అభిప్రాయ భేదాలున్నా సాధ్యమైనంత త్వరలో స్వాతంత్ర్యం లభింప చేయవలసినదిగా మాల్టా ఆధికార పక్షమూ, ప్రధాన ప్రతిపక్షమూ కోరినవి. మిగతా పక్షములు మరో రకం అభిప్రాయం ప్రకటించినపని శ్రీ శాన్స్ చెప్పారు.

రేపు మధ్యాహ్నం 12-30కు విడుదల

హత్యానేరంతో మిమ్ముల ఆశ్చర్యపరచు చిత్రం వెండితెరపైకి వస్తున్నది.

బుందేల్ ఖండ్ ఫిలిమ్స్ సమర్పించు

"ముల్ జిమ్"

తా: ప్రదీప్ కుమార్, షకిల, ఎన్. ఎ. అన్సారి, నిలోఫర్, నస్రీన్, జానీవాకర్.

నిర్మాత అండ్ దర్శకుడు: ఎన్. ఎ. అన్సారి
సంగీతం: రవి
లిరిక్స్: షకీల్

ప్యాలెస్ హైద్రాబాద్
అలంకార్ సికింద్రాబాద్

రెండు థియేటర్లలో 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.

—శ్రీ సినీకార్పొరేషన్ విడుదల

నేడే సా॥ 6-30 గం॥ గొప్ప విడుదల

ఎల్. బి. ఫిలిమ్స్ సంగీతమయ చిత్రం

"అన్లీ - నన్లీ"

సంగీతం: శంకర్ జైకిషన్.

తా: దేవానంద్, సాధన, అన్వర్, నజీర్ హుసేన్.

జియా టాకీస్- మల్లేపల్లి

ఆటలు: 6-30, 9-30.

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

టెండరు నోటీసు

దిగువ నుదాహరించిన పనులకు కమీషనర్‌కు అడ్రసుచేస్తూ దిగువ సంతకంచేసిన వారి కార్యాలయమునకు 18-6-1968 సా॥ 3-0 గం. వరకు అందునట్లు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

టెండర్లు పరిశుభ్రంగా అర్థమయ్యే విధంగా వ్రాయవలెను. తక్కువ టెండర్ అంగీకరించుటకు మున్సిపల్ కమీషనర్ బద్ధుడై వుండడు. టెండర్ షెడ్యూల్‌ను హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సెక్రటరీ సెక్షన్ నుండి పొందవచ్చును.

క్రమ సంఖ్య	పని పేరు	పైకం	ధరావతు పైకం 2 1/2శాతం	పూర్తి చేయవలసిన గడువు
(1)	మంచిర్యాల సిమెంటు ఫ్యాక్టరీ నుండి బారుషఫా హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్టోర్స్‌కు (1,000 టన్నుల) సిమెంట్ తీసుకొనిపోవుట	రు. 29,400/-	రు. 735/-	3 నెలలు

సిటీ ఇంజనీర్
హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

జిల్లా పరిషత్, వరంగల్

దిగువ నుదాహరించిన పనులకు రిజిష్టరయిన కంట్రాక్టర్లు మరియు ప్రముఖ కంపెనీల నుండి వరంగల్, జిల్లా పరిషత్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌చే 2-7-1968 సా: 3-0 గం॥ వరకు అందునట్లు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. హాజరయిన టెండరుదార్ల సమక్షంలో అదేరోజు సా॥ 3-30 గం॥ టెండర్లు తెరువబడును.

వరుస సంఖ్య	పని పేరు	కంట్రాక్టు స్వరూపం	చెల్లించవలసిన ధరావతుపైకం	తదుపరి సెక్యూరిటీ డిపాజిట్	కంట్రాక్టు గడువు
1	2	3	4	5	5
(1)	గూడూర్ నర్సంపేట వద్ద లో లెవెల్ కాజ్‌వే నిర్మాణం.	లమ్ సమ్	1250/-	1250/-	6 నెలలు
(2)	మహబూబాబాద్ నుండి నెల్లికుదురు (ఆమన్‌గల్ గ్రామసరిహద్దులు) వరకు రోడ్ మెటలింగ్.	లమ్ సమ్	1000/-	1000/-	,,
(3)	గర్నూర్ నుండి సోమారం వరకు (సోమారం గ్రామ సరిహద్దులు) రోడ్ మెటలింగ్.	లమ్ సమ్	900/-	900/-	,,
(4)	జఫర్‌గడ్ నుండి కొండూరు వరకు (జఫర్ గడ్ గ్రామ సరిహద్దులు) రోడ్ మెటలింగ్.	లమ్ సమ్	1500/-	1500/-	,,
(5)	జఫర్‌గడ్ నుండి కొండూరు వరకు (దివిటిపల్లి గ్రామ సరిహద్దులు) రోడ్ మెటలింగ్.	లమ్ సమ్	1000/-	1000/-	,,
(6)	చింతలపల్లి నుండి సంగం వరకు రోడ్ మెటలింగ్.	లమ్ సమ్	1500/-	1500/-	,,

టెండర్ షెడ్యూళ్ళు సేల్సుటాక్స్‌తో సహా రు: 5-10 న. పై. (ఐదు రూపాయిల పది నయాపైసలు) చెల్లించి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జిల్లాపరిషత్, కార్యాలయం, వరంగల్: పోస్టు హన్మకొండ నుండి 26-6-68 లోపు పనిరోజులలో పొందవచ్చును. టెండర్ డాక్యుమెంట్లకై చెల్లించిన డబ్బు వాపసు యివ్వబడదు.

ఏ కారణములు చూపక ఏ టెండరయిన అంగీకరించుట లేక నిరాకరించుటకు జిల్లాపరిషత్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హక్కుగలిగి యున్నారు.

టెండర్ డాక్యుమెంటు ఖరీదు మరియు కోరబడిన డిపాజిట్ పైకమును ఎస్- II డిపాజిట్లు మరియు అడ్వాన్సులు (వడ్డీకలిగి యుండని డిపాజిట్లు) (3, ఇతర డిపాజిట్ల అకౌంట్స్- లోకల్ ఫండ్స్- డిపాజిట్స్- ఎ. జిల్లా ఫండ్స్ (i)- (బి) జిల్లా పరిషత్ ఫండ్స్ పద్దులక్రింద జిల్లా పరిషత్ ఫండ్స్‌కు చెల్లించవలెను.

వి. వి. ఆర్. శంకర్
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్.

జూన్ 14, 15, 16
శుక్ర, శని, ఆదివారములు
ఉ॥ 11-30 గం॥
ప్రత్యేక ఆటలు:
సొంతవూరు
(తెలుగు)
తా: ఎస్.జానకి, ఎస్.టి.రామారావు, రాజసులోచన.
ప్రభాత్- హైద్రాబాద్
ఫోన్: 84543.
(Bahar)

Edited Printed and pblishedby N Nrothm Reddy M. A. for the Golkonda publication Ltd. at Golkonda printing press Hyderdbad (A. P.)